పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక

27న..



- 3న నోటిఫికేషన్.. సత్వరమే అమల్లోకి కోడ్
- కేఎస్ లక్ష్మణరావు పదవీకాలం మార్చి 29తో ముగింపు

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ని ప్రకటించింది. ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పదవీకాలం మార్చి 29తో ముగియనుండటంతో ఆ లోపు ఎన్నిక నిర్వహణకు ఉపక్రమించింది. కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి ప్ర ఫుల్ అవాస్తి జారీ చేసిన ప్రకటనని ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్‌యాదవ్ జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ నాగలక్ష్మికి పంపారు. ఎన్నికల కోడ్ సత్వ రమే అమల్లోకి వస్తుందని, జనరల్ ఎలక్షన్‌కు ఏవిధంగా అయితే ప్రవర్తనా నియమావళి ఉంటుందో యథా తథంగా ఎమ్మెల్సీ ఎన్నికకు కూడా అమలవుతుందని సీఈవో స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నెల 3న సోమవారం విడుదల చేయనుండగా ఆ రోజు నుంచి పదో తేదీ వరకు నామినేషన్లను అధికారులు స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 27 పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనున్నది. కాగా కాగా ఎన్నికల ప్రక్రియ మార్చి 8తో ముగియనున్నది.

షెడ్యూల్ ఇలా..

- నోటిఫికేషన్ : ఫిబ్రవరి 3(సోమవారం)
- నామినేషన్ల దాఖలు : ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు
- నామినేషన్ల పరిశీలన : ఫిబ్రవరి 11
- నామినేషన్ల ఉపసంహరణకు గడువు : ఫిబ్రవరి 13
- పోలింగ్ తేదీ : ఫిబ్రవరి 27
- ఓట్ల లెక్కింపు : మార్చి 3

ఎన్నికల కోడ్ అమలులో ఉండే జిల్లాలు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని అన్ని ని యోజక వర్గాలతో పాటు బాపట్ల జిల్లాలోని వేమూరు, కొల్లూరు, చుండూరు, భట్టి ప్రోలు, అమర్తలూరు, నిజాంప ట్నం, నగరం, చెరుకుపల్లి, రేపల్లె, బాపట్ల, పిట్టలవా నిపాలెం,కర్లపాలెం మండలాల్లో

(మిగతా 8వ పేజీలో)





నమ్మకమైన సేవకు ప్రతిఫలం ఆనందమే

- బైబిల్ మిషన్ అధ్యక్షుడు జె.శామ్యూల్ కిరణ్
- ముగిసిన బైబిల్ మిషన్ మహోత్సవాలు



జాగా.. జాప్యం

ప్రభుత్వం మారింది.. పేరు మారింది.. అయినా అల్పాదాయవర్గాల వారి ఇంటి కల నెరవేరడం లేదు. జాగా వస్తోంది.. ఇల్లు కట్టుకుందాం.. అద్దె కష్టాల నుంచి బయట పడదామనుకున్న దరఖాస్తుదారులు ఏళ్లుగా ఎదురుచూపులతో ఉన్నారు. వైసీపీ ప్రభు త్వం జగనన్న స్మార్ట్‌సిటీల పేరుతో హడావుడి చేయగా కూటమి ప్రభుత్వం దానిని ఎన్టీఆర్ స్మార్ట్‌సిటీగా పేరు మార్చడం తోనే సరి పెట్టింది. బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు ఆకాశాన్నంటుతుండగా.. సామా న్యులు స్థలాలు కొనుగోలు చేయ లేకపో తున్నారు. ఈ పరిస్థితుల్లో తక్కువ ధరకు ప్రభుత్వం అందజేసే స్మార్ట్‌సిటీల్లో ఇంటి స్థలాల కోసం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 28,416 మంది దరఖాస్తులు చేసుకుని ఎదురు చూస్తు న్నారు. అయితే ఇంతవరకు స్మార్ట్‌సిటీల భూ సేకరణ దశ దాటలేదు. స్థలాల సేకరణ.. లేఅవుట్ల ఏర్పాటు.. ధర నిర్ణయం.. ప్లాట్ల కేటాయింపు.. ఎప్పటికి జరుగు తుందనేది తెలియడంలేదు. ఇటీవల మంత్రి నారా యణ ఎన్టీఆర్ స్మార్ట్ సిటీలపై సమీక్షించి ప్రక్రియ వేగవంతం చేయమని ఆదేశించినా అధికారుల్లో కదలిక కానరావడంలేదు.

హడావుడితో స్మార్ట్‌సిటీలు సరి

- అల్పాదాయవర్గాల కల నెరవేరేదెన్నడో?
- నెలలు గడుస్తున్నా ప్రారంభంకాని భూ సేకరణ
- గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో
- 28,416 దరఖాస్తులు
- మంత్రి నారాయణ సమీక్షించినా వేగవంతం కాని ప్రక్రియ

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

స్థలం కొని ఇల్లు కట్టుకోవాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్యులకు అసాధ్యం. ఈ పరిస్థితుల్లో అల్పాదాయ వర్గాలకు తక్కువ ధరలకే స్థలాలు ఇస్తామంటూ గత వైసీపీ ప్రభుత్వం జగనన్న స్మార్ట్‌సిటీల పేరుతో హడావుడి చేసింది. తక్కువ ధరకు ప్రభుత్వం స్థలం ఇస్తుందని అందులో ఇల్లు కట్టుకోవచ్చని ఎందరో ఆశపడ్డారు. వేలాది మంది మధ్య తరగతి వర్గాలు ఇంటి జాగా కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకటనకే పరిమితమైంది. భూ సేక రణ జరగలేదు.. లేఅవుట్ల ఏర్పాటు చేయలేదు. స్థలాలు వస్తాయని ఆశించిన వారికి నాటి ప్రభుత్వ తీరుతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జగనన్న స్మార్ట్ సిటీల పేరును ఎన్టీఆర్ స్మార్ట్‌సిటీలుగా పేరు మా ర్చింది. కూటమి ప్రభు త్వంలో తమకు తప్ప నిసరిగా స్థలాలు వస్తా యని దరఖాస్తుదారులు ఆశ లు పెట్టుకున్నారు. అయితే నెల లు గడుస్తున్నా వారి కల నెరవేర లేదు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 28,416 మంది ఇంటి స్థలం కోసం ఎదురు చూస్తున్నారు. స్థలాల కేటాయింపును మూడు విభాగాలుగా విభజించి దరఖాస్తులు స్వీకరించారు. 150 చదరపు గజాల స్థలాల కోసం 9,361 మంది, 200 చదరపు గజాల కోసం 8,228 మంది, 240 చదరపు గజాల కోసం 10,827 మంది దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపాల్టీల వారీగా దరఖాస్తుదారుల జాబితాలను సిద్ధం చేశారు. స్థలాలను సేకరించి లేఅవుట్లు ఏర్పాటు చేసిన అనంతరం దరఖాస్తుదారులకు ప్లాట్లను ప్రభుత్వం విక్రయించాలి. అయితే ఇంకా భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కాలేదు. లేఅవుట్ల ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో వారు నిరాశకు లోనవుతున్నారు.

మునిసిపాల్టీ	దరఖాస్తుల సంఖ్య
బాపట్ల	3,171
చిలకలూరిపేట	651
గుంటూరు	9,614
మాచర్ల	436
మంగళగిరి	1,344
నరసరావుపేట	1,864
పొన్నూరు	531
రేపల్లె	1,066
సత్తెనపల్లి	346
తాడేపల్లి	2,065
తెనాలి	2,962
వినుకొండ	608
దాచేపల్లి	56
గురజాల	21
అద్దంకి	1,104
చీరాల	2,095
మొత్తం	28,416



నిర్ణయంతోనే సరి

పురపాలక సంఘాల్లో కొత్తగా లేఅవుట్లు వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం భూ బ్యాంకు ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ నేపథ్యం లో కొత్త లేఅవుట్లు ఏర్పాటుకు అర్బన్ డెవలప్ మెంట్ అథార్టీ లకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇప్పటి వరకు ఏ ఒక్క మున్సిపాల్టీ పరిధిలో లేఅవుట్లు ఏర్పా టు చేయలేదు. గత నెలలో మున్సిపల్ శాఖ మంత్రి నారా యణ ఎన్టీఆర్ స్మార్ట్‌సిటీల లేఅవుట్లపై సమీక్షించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదే శించారు. అయితే ఇంతవరకు అధికారుల్లో కదలిక లేదు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, కలెక్టర్, ఎస్పీ నాగలక్ష్మీ, సతీష్‌కుమార్, ర్యాలీలో పాల్గొన్న పెమ్మసాని, రామాంజనేయులు, నసీర్, మాధవి

అక్షరం అండగా.. వాయిదా

కోడ్ కారణంగా ఆగిన సమావేశం

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా.. ఆంధ్రజ్యోతి గుంటూరు ఎస్‌వీఎన్‌కాలనీలో నిర్వహించ తల పెట్టిన సమావేశం వాయిదా పడింది. గడిచిన నా లుగు రోజులుగా ఆంధ్రజ్యోతి, కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేక కథనాల ద్వారా సమాజం ముందుంచింది. ఈ క్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్, ఎమ్మెల్యే గల్లా మాధవి, కార్పొరేటర్ వేము లపల్లి శ్రీరామ్‌ప్రసాద్, కార్పొరేషన్, పోలీసు అధి కారులను, సమస్యలు ఎదుర్కొంటున్న స్థానికు లను ఒక వేదిక మీదకు తీసుకువచ్చేందుకు ఆంధ్రజ్యోతి గురువారం సాయంత్రం సమావేశా న్ని ఏర్పాటు చేయగా అనూహ్యంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో సమావేశాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. ప్రజలను- ప్రజా ప్రతినిధులను ఒకే వేదిక మీదకు తెచ్చి వారి సమస్యలు పరిష్కరించే ఆంధ్రజ్యోతి అక్షర కృషి కోడ్ అనంతరం ముందుకు సాగుతుందని తెలి యజేస్తున్నాం.. ప్రజలు గమనించగలరు.

భూ విలువలు .. పెరిగాయ్



- వాణిజ్య ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ చార్జీల పెరుగుదల
- సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో మోస్తరుగా పెంపు
- రేపటి నుంచి అమల్లోకి నూతన మార్కెట్ విలువలు

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ భూ విలువలు పెరిగాయి.. పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీలు శని వారం నుంచి అమల్లోకి రానున్నాయి. అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో పది నుంచి 20 శాతం వరకు మార్కెట్ విలువలు పెంచారు. సెమీఅర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఓ మోస్తరుగా చార్జీలను పెంచారు. వాణిజ్య ప్రాంతాల్లో, ధనికవర్గాలు నివాసం ఉండే రెసిడెన్షియల్ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను గజానికి 10 నుంచి 15 వేల వరకు పెంచారు. పెరిగిన మార్కెట్ విలువలను పరిశీలిస్తే..

మంగళగిరి పరిధిలో భారీగా..

రాజధాని సమీపంలోని మంగళగిరి ప్రాంతంలో భూ ముల మార్కెట్ విలువలను భారీగానే పెంచారు. తాడేపల్లి పరిధిలో మార్కెట్ విలువ గజం ఇప్పటి వరకు తక్కువలో 5 వేల 500 ఉంది. అయితే దాన్ని ఏకంగా 10 వేలకు పెంచారు. ఎక్కువగా 15 వేలు ఉంటే దానిని కూడా రూ.30 వేలకు పెంచారు. మంగళగిరిలో అతి తక్కువ గజం 6 వేలు ఉండగా దానిని ప్రస్తుతం 10 వేలకు పెంచారు. అత్యధికంగా గజం 24 వేలు ఉంటే దానిని ఏకంగా రూ.40 వేలకు పెంచారు. ఆత్మకూరు ప్రాంతంలో తక్కువగా గజం 5 వేలు ఉంటే దానిని ఎనిమిది వేలకు పెంచారు. ఎక్కువగా 8 వేలు ఉంటే దానిని పదివేలకు పెంచారు.

తెనాలి ప్రాంతంలో..

తెనాలి పట్టణంలోనూ భూముల మార్కెట్లలో కొన్ని వ్యాపార వాణిజ్య ప్రాంతాల్లో భారీగా పెంచారు. గాంధీనగర్లో తక్కువ 20 వేలు ఉంటే దానిని 24 వేలకు పెంచారు అత్యధికంగా 50 వేలు ఉంటే దానిని 60 వేలకు పెంచారు గంగానమ్మపేటలో తక్కువ 20 వేలు ఉంటే దానిని 25 వేలకు, ఎక్కువ 50 వేలు ఉంటే దానిని 60 వేలకు పెంచారు. మార్కెట్ ఏరియాలో తక్కువగా 25 వేలు ఉంటే దానిని 30 వేలకు, అత్యధిక స్థాయిలో 50 వేలు ఉంటే దానిని 60 వేలకు పెంచారు.

బాపట్ల ప్రాంతంలో..

జిల్లా కేంద్రమైన బాపట్లలోని పలు ప్రాంతాల్లో మా ర్కెట్ విలువలు స్వల్పంగా పెరిగాయి. జీబీసీ రోడ్డులో తక్కువగా 9 వేలు ఉంటే దానిని 13 వేల పెంచారు. అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 32 వేలకు పెం చారు. ఆఫీసర్స్ క్లబ్ రోడ్డులో తక్కువగా 8 వేలు ఉంటే దానిని 12 వేలకు, ఎక్కువగా ఉన్న 22 వేలను నాలుగు వేలు తగ్గించి 18 వేలకు కుదించారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డులో తక్కువగా 7 వేలు ఉంటే దానిని 9 వేల 500కు పెంచారు. ఇప్పటివరకు అత్యధికంగా ఉన్న 13 వేలను 16 వేలకు పెంచారు.

చీరాలలోనూ పెరిగాయి..

చీరాలలోను భూముల మార్కెట్ విలువలను పెంచా రు. ఆంజనేయస్వామి దేవాలయం రోడ్డు, ఊటుకూరి వారి వీధి ప్రాంతంలో భూమి మార్కెట్ విలువ తక్కువలో 5 వేలు ఉంటే దానిని 7 వేలు పెంచారు. అత్యధికంగా 16 వేలు ఉంటే 20 వేలకు పెంచారు. సంతబజారు, గంజిపాలెం ప్రాంతాల్లో తక్కువగా 10 వేలు ఉంటే దానిని 12 వేలకు, ఎక్కువ 24 వేలు ఉంటే 35 వేలకు పెంచారు.

నరసరావుపేటలోనూ స్వల్పం..

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావు పేటలోను ఈ దఫా స్వల్పంగానే భూముల మార్కెట్ విలువ లు పెంచారు. రైల్వేస్టేషన్ రోడ్డులో తక్కువగా 19వేల 500 ఉంటే దానిని 21 వేలకు, అత్యధికంగా 78 వేలు ఉంటే దానిని 80 వేలకి పెంచారు. సత్తెనపల్లి రోడ్డులో తక్కువగా 32 వేల 500 ఉంటే దానిని 35 వేలు, అత్యధికంగా 52 వేలు ఉంటే దానిని 57 వేలకు పెంచారు. చిలకలూరిపేట రోడ్డులో తక్కువగా 39 వేలు ఉంటే దానిని 42 వేలకు, ఎక్కువగా 78 వేలు ఉంటే దానిని 80 వేలకు పెంచారు.

గుంటూరులో.. గజం 95 వేలు

గుంటూరులోని బ్రాడీపేటలో గజం మార్కెట్ విలువ ఇప్పటి వరకు రూ.84 వేలుగా ఉంది. తాజాగా ఆ విలువను రూ.95 వేలకు పెంచారు. తక్కువలో గజం రూ.38 వేలు ఉండగా దానిని రూ.42 వేలకు పెంచారు. బ్రాడీపేటలో అతి తక్కువ గజం 36 వేలు ఉండగా దానిని 38 వేలకు పెంచారు. విద్యానగర్, వికాస్‌నగర్, హరిహర మహల్ రోడ్లలో తక్కువగా 32 వేలు, అత్యధికంగా 38 వేలు ఉండగా, అక్కడ తాజాగా తక్కువగా 35 వేలకు, ఎక్కువగా 40 వేలకు పెంచారు. బృందావన్ గార్డెన్స్ ప్రాంతంలో ఇప్పటి వరకు తక్కువగా 34 వేలు, అధికంగా రూ.39 వేలు ఉండగా దానిని 35 వేలు, 40 వేలు చేశారు. కృష్ణనగర్‌లో తక్కువ 33 వేలు ఉంటే దానిని 34 వేలకు పెంచారు. అత్యధికంగా 36 వేలు ఉంటే 37 వేలకు పెంచారు. పట్టాభిపురంలో తక్కువగా గజం 34 వేలు ఉంటే అక్కడ కూడా 35 వేలకు పెంచారు. ఎక్కువగా 36 వేలు ఉంటే దానిని 37 వేలకు పెంచారు.

రేపల్లెలో స్వల్పంగా..

రేపల్లెలో స్వల్పంగానే భూముల మార్కెట్ విలువలను పెంచారు. రైల్వేస్టేషన్ రోడ్డులో ప్రస్తుతం తక్కువగా 17 వేలు ఉంటే దానిని 18 వేలకు పెంచారు. అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 26 వేల 500 కు పెంచారు. ఉప్పూడి రోడ్డులో తక్కువ 13 వేలు ఉంటే దానిని 18 వేలకు, అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 26, వేల 500కు పెంచారు. రామకోటిపేటలో తక్కువగా 17 వేలు ఉంటే 18 వేలు, అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 26 వేల 500కు పెంచారు.

చిలకలూరిపేటలో..

చిలకలూరిపేటలోని కృష్ణమహల్ రోడ్డులో అతి తక్కువగా 17 వేలు ఉంటే దానిని 19 వేలకు పెంచారు. అత్యధికంగా 25, వేల 500 ఉంటే దానిని అంతేఉంచారు. నరసరావుపేట రోడ్డులో తక్కువగా 5 వేలు ఉంటే 6 వేలకు, ఎక్కువగా 7 వేల200 ఉంటే 8 వేలకు పెంచారు. చీరాల నుంచి నరసరావుపేట వెళ్లే రోడ్డులో తక్కువగా 15 వేలు ఉంటే దానిని 16 వేల 500, అత్యధికంగా 15 వేలు ఉండగా దానిని 16 వేల 500కు పెంచారు.

సత్తెనపల్లిలో భారీగా..

సత్తెనపల్లి పట్టణంలో భూముల మార్కెట్ విలువల ను భారీగా పెంచారు. మెయిన్ రోడ్డులో ప్రస్తుతం అతి తక్కువ ధర 3వేల 600 దానిని 4వేల 500కు పెంచారు. అత్యధికంగా 22 వేల 500 ఉంటే దానిని ఏకంగా 46 వేలకు పెంచారు. రైల్వే స్టేషన్‌రోడ్డులోని పశ్చిమ వైపు తక్కువగా గజం 8 వేల 200 ఉంటే దానిని 10 వేలకు పెంచారు. ఎక్కువగా 46 వేలు ఉంటే దానిని 50వేలకు పెంచారు. కట్టమూరు వారి వీధి మెయిన్ రోడ్డులో తక్కువగా 8 వేల 200 ఉంటే దానిని పదివేలకు, అత్యధికంగా 22 వేల 500 ఉంటే 30వేలకు పెంచారు.

నేరాల నియంత్రణకు.. సీసీ కెమేరాలు

- నేరగాళ్లలో నేరాల ఆలోచన రాకుండా చేయడమే లక్ష్యం
- దేశంలో మొదటిసారిగా పల్నాడులో డిజిటల్ బారికేడింగ్
- నరసరావుపేటలో వివిధ విభాగాల ప్రారంభోత్సవంలో డీజీపీ తిరుమలరావు

నరసరావుపేట లీగల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): నేరాలు చేయాలనే ఉద్దేశం నేరస్తులకు రాకూడదనేది పోలీ సుల ప్రథమ లక్ష్యం. అందుకోసం ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాం. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమేరాలను అమరుస్తున్నాం..' అని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. డాగ్‌స్క్వాడ్, డ్రోన్లు, సీసీ కెమెరాలు, డిజిటల్ బారికేడింగ్ విభాగాలను నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం డీజీపీ ప్రారం భించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గౌరవ వంద నం సమర్పించారు. ఎస్పీ కార్యాలయంలో డీజీపీ మొక్కలు నాటారు. నూతనంగా నిర్మించిన పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కార్యాలయంలో పోలీస్ అధికారులు, మీడియా ప్రతినిధులతో డీజీపీ మాట్లాడారు. దాతలు ముందుకు వచ్చి వారి ప్రాంతాల్లో సీసీ కెమేరాలను అమర్చుకోవాలన్నారు. నేరం జరిగిన తర్వాత దాన్ని ఛేదించడం కాకుండా ముందస్తుగానే దానిని నియం త్రించే చర్యలు అవసరమన్నారు. సీసీ కెమేరాల సహా యంతో నిఘా ఏర్పాట్లు చేస్తూ నేరాలు తగ్గుతాయన్నారు. సీసీ కెమేరాలను అనుసంధానం చేసి సంబంధిత పోలీ స్‌స్టేషన్, కమాండ్ కంట్రోల్ భవనం నుంచి పరిశీలిస్తూ తగిన ఆదేశాలు జారీ చేయవచ్చన్నారు. నేర పరిశోధనకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల సబ్ డివిజన్‌కు 5 డ్రోన్ల చొప్పున కేటాయించినట్లు చెప్పారు. దేశంలోనే మొద టిసారిగా డిజిటల్ బారికేడింగ్‌ను పల్నాడు జిల్లాలో ఏర్పా టు చేసినట్లు డీజీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుం టూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠత్రిపాఠి, ఎస్పీ కంచి శ్రీని వాసరావు, కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్‌గనోరే, నర సరావుపేట ఆర్డీవో, తదితరులు పాల్గొన్నారు.



నరసరావుపేటలో డిజిటల్ బారికేడ్లను ప్రారంభిస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు.

దూరవిద్య డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల

● రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.770

పెదకాకాని, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (దూర విద్యా కేంద్రం) గతేడాది అక్టోబరు, నవంబరు నెలల్లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేశారు. దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు కార్యాలయంలో ఫలితాలు విడుదలయ్యాయి. ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాల్లో బీఏ, బీకాం (జనరల్), (కంప్యూటర్ అప్లికేషన్స్) ఒకటి, రెండు, మూడో సెమిస్టర్‌ల రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దూరవిద్య కేంద్రం పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ పరీక్షల ఫలితాలకు సంబంధించి అభ్యర్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఫిబ్రవరి 11వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.770 చెల్లించి ఫిబ్రవరి 14వ తేదీలోగా దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి దరఖాస్తు అందేలా పంపాలని సూచించారు. కార్యక్రమంలో దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి, సీటీ ఏ నిర్మల, సూపరింటెండెంట్ నేలపాటి నాగేశ్వరరావు, ఎల్ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

9వ ఏషియన్ పోటీలకు చంద్రమౌళి ఎంపిక



చంద్రమౌళిని అభినందిస్తున్న శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎండీ గిరీష

గుంటూరు(తూర్పు), జనవరి 29(ఆంధ్రజ్యోతి): చైనాలోని హర్బిన్‌లో ఫిబ్రవరిలో జరిగే 9వ ఏషియన్ శీతాకాల పోటీలకు ఐస్ స్కేటింగ్ విభాగంలో రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి భారత జట్టుకు ఎంపికైయ్యారు. వైజాగ్‌కు చెందిన చంద్రమౌళి ప్రస్తుతం గుంటూరులో శిక్షణ పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఏషియన్ పోటీలకు ఎంపికైన చంద్రమౌళిని బుధవారం శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు, ఎండీ గిరీషలు ప్రత్యేకంగా అభినందించారు. దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాజా, మురళి, అబ్దుల్ హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రతిష్టకు సంబంధించిన ఎన్నికలు ఇవి

● పార్టీలు ఆలపాటి త్యాగాన్ని మరువకూడదు

● కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల్లో జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కేవలం ఆలపాటికి సంబంధించినవి ఏమాత్రం కాదనీ, అవి మూడు పార్టీల ప్రతిష్ఠకు సంబంధించిన ఎన్నికలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ బుధవారం మూడు పార్టీల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, టీడీపీ జోన్- 5 ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన రాష్ట్ర నాయకుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఎమ్మెల్సీగా ఆలపాటి విజయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో 29 రోజుల్లో మొత్తం ఓటర్లను కలిసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తెనాలి నియోజకవర్గంలో ఆలపాటి చేసిన కృషి మరువరాదని కూటమి పార్టీలకు ఆయన గుర్తుచేశారు. ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మూడు పార్టీలపై ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 70 శాతం ఓట్లు మాత్రమే నమోదయ్యాయని, మిగిలిన ఓట్లు కూడా గడువు తేదీలోపు నమోదయ్యేలా కృషి చేయాలని తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు కూటమి ప్రభుత్వ ఏడునెలల పాలనపై ప్రజలు చెప్పే అభిప్రాయమని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ఆలపాటి గెలుపు కోసం మూడు పార్టీలు కలిసి పనిచేస్తామని చెప్పారు. చిట్టాబత్తిన శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, వడ్రాణం హరిబాబు, నిమ్మల శేషయ్య, అడక శ్రీనివాసరావు, వేములకొండ శ్రీనివాస్, మన్నవ వంశీకృష్ణ, దామచర్ల జనార్ధనరావు, బొబ్బిలి రామారావు పాల్గొన్నారు.

మిర్చి రైతుల సమస్యల పరిష్కారానికి సీఎం హామీ

● ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం వ్యాప్తంగా, ప్రధానంగా ఉమ్మడి గుంటూరు జిల్లా మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు బుధవారం తెలిపారు. ఇందుకు సబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారన్నారు. ఈ నెల 12న సీఎంకు మిర్చి రైతుల సమస్యలపై లేఖ రాయటంతో పాటు, మంగళవారం జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మరోమారు సీఎం దృష్టికి మిర్చి రైతుల సమస్యలను తీసుకెళ్లినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, మార్కెట్ ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారనీ, మిర్చి ధరల క్షీణత, ఉత్పత్తి వ్యయాలు, తెగుళ్ల ప్రభావం వంటి అంశాలపై సమగ్ర పరిష్కార చర్యలు త్వరలోనే అమలులోకి రానున్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ మిర్చి వంగడాలకు క్వింటాలుకి సగటు ధర సగానికి పైగా తగ్గిందని, ప్రీ-సీజన్ అమ్మకాల సమయంలో ఈ గణనీయమైన తగ్గుదల ఉంటుందని, ఫిబ్రవరి చివరి నాటికి ప్రధాన పంట సీజన్ అంచనా వేయనుండటంతో, క్వింటాలుకు ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని, ఫలితంగా ఒక్కో రైతుకు ఎకరాకు సగటున రూ.60 వేల వరకు నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని సీఎంకి ఎంపీ లావు వివరించారు. ప్రపంచ మార్కెట్లో మార్పుల కారణంగా మిర్చి ఎగుమతులు తగ్గి రైతులపై ప్రతికూల ప్రభావం పడిందని, బ్లాక్ థ్రిప్స్ వ్యాధి ప్రభావంతో కొత్త తెగులు వల్ల పంట దిగుబడి తగ్గడంతో రైతుల ఆదాయం మరింత దెబ్బతిందని వివరించారు. ఎరువులు, పురుగు మందుల ధరల పెరుగుదలతో రైతులకు పెట్టుబడుల భారం పెరిగిదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఆయన తక్షణమే వ్యవసాయ, మార్కెటింగ్, వాణిజ్య శాఖలను అప్రమత్తం చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. మిర్చి రైతులకు మేలు చేయడంతో పాటు వారి భవిష్యత్తును కాపాడేందుకు సీఎం స్పష్టంగా హామీ ఇచ్చారని ఎంపీ లావు తెలిపారు.

జగన్ అప్పులు.. రాష్ట్రానికి తిప్పలు

● ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): స్వార్థ రాజకీయాల కోసం జగన్ ఆర్థిక విధ్వంసం సృష్టించారని, 2014-19లో చంద్రబాబు వేసిన పునాదులను జగన్ కుప్పకూల్చారని, లక్ష కోట్లు అప్పు ఎందుకు తెచ్చారో, ఏం చేశారో తెలియని దుస్థితి నెలకొందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటైన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఎన్టీఆర్ వైద్యసేవ, ధాన్యం బకాయిలు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెల్లించారని, జగన్ అప్పులు రాష్ట్రానికి తిప్పలు తెచ్చాయని అన్నారు. అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. జగన్ చేసిన అప్పులకు నేడు రాష్ట్రంలో వచ్చే ఆదాయం అప్పులకు, వడ్డీకి సరిపోవడం లేదన్నారు. చేసిందంత చేసి ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాధనాన్ని అమరావతి, పోలవరం, పెన్నానదుల అనుసంధానికి సీఎం ఖర్చు పెడుతున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాపత్రయం పడుతున్నారని అన్నారు. వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, పార్టీ నూజండ్ల మండల అధ్యక్షుడు మీసాల మురళి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో రాష్ట్రం దివాళా తీసింది

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, లక్షా 40 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపు భారం రాష్ట్ర ఖజానాపై పడిందన్నారు. గడిచిన ఏడు నెలలో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా మొత్తం వైసీపీ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.450 కోట్లు, చిక్కీలు, కోడిగుడ్లు రూ.256 కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800 కోట్లు, ఉద్యోగులకు బకాయిలు రూ.20 వేల కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ.19 వేల కోట్లు, గృహనిర్మాణం బకాయిలు రూ.7800 కోట్లు, ఉపాధి హామీ బకాయిలు రూ.2100 కోట్లు, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెట్టిన మొత్తం బకాయిలు రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయని, ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా బకాయిలు పెట్టలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి విలాసాలు, జల్సాలకు రూ.19,871.35 కోట్లు ప్రభుత్వ ధనం దుబారా చేశారన్నారు. రుషికొండపై విలాసవంతమైన భవనాల నిర్మాణానికి రూ.600 కోట్ల, ప్రకటనల పేరుతో సాక్షి దినపత్రికకు దోచిపెట్టిన మొత్తం రూ.500 కోట్లు అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నిర్వహణకు ప్రజాధనం రూ.15.20 కోట్లు, పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలకు రూ.13 కోట్లు ఖర్చు చేశారన్నారు.

సాగర్ సమాచారం

విజయపురిసౌత్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం బుధవారం నాటికి 553.30 అడుగులు ఉంది. ఇది 217.10 టీఎంసీలకు సమానం. మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 46,345 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	123,132,142
చికెన్ విత్ స్కిన్	230.00
చికెన్ స్కిన్ లెస్	240.00

ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

రెంటచింతల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పులివెందుల ఓటర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందున మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీమానా చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సత్రశాలలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీకి వెళ్లని జగన్‌కు ఎమ్మెల్యే పదవి మాత్రం ఎందుకని విమర్శించారు. జగన్ పరిపాలన అంతా అరాచకమేననీ, ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని ఆరోపించారు. సీఎం చంద్రబాబును ఆడిపోసుకోవడం తప్ప జగన్‌రెడ్డి చేసింది శూన్యమన్నారు. వైసీపీ హయాంలో ఎడాపెడా చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే సరిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తీసుకునే చర్యల్లో ఏమైనా లోపాలుంటే ఎత్తి చూపొచ్చనీ, తరచూ రోడ్డెక్కి నిరసనలు చేపట్టడం సరికాదన్నారు. నిరసనలకు ఇకపై దీటుగా స్పందిస్తామని హెచ్చరించారు. మాచర్ల పౌరులంతా స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నారనిపేర్కొన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ ప్రభురాజ్, లింగయ్య, మాజీ డీసీ చైర్మన్ నల్లబిరుదు నరసింహారావు,బీసీ నేత నీలం మల్లయ్య, గోగుల వెంకట్రామిరెడ్డి, శీలం నేని శివ, సన్నెగంటి సిద్ధయ్య, వెంకటరాజ తదితరులు పాల్గొన్నారు.

కళా, సాంస్కృతిక సభలను విజయవంతం చేయండి

గుంటూరు(తూర్పు), జనవరి 29(ఆంధ్రజ్యోతి): అఖిల భారత ప్రజా సాహిత్య కళా సాంస్కృతిక వేదిక (ఏఐపీఎల్‌సీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి మూడు రోజుల పాటు స్థానిక ఎన్జీవో, రెవెన్యూ కల్యాణ మండపాల్లో జరిగే సభలను విజయవంతం చేయాలని జనసాహితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ తెలిపారు. సభల్లో భాగంగా భగత్‌సింగ్‌పై నృత్యరూపకం, కేనోన మానుష్ నాటిక, 'అమ్మ' నాటకం, బుడతల బుర్రకథ వంటి అంశాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక పలు రాష్ట్రాలను చెందిన మేధావులు, సాహితీ వేత్తలు పాల్గొని సందేశాలు ఇస్తారని అన్నారు. సభలలో ప్రజలు, సాహిత్య కళాభిమానులు, ప్రగతిశీల శక్తులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో సవరణలకు అవకాశం

గుంటూరు (విద్య) జనవరి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధ్యాయులు టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో నమోదు చేసిన వివరాల్లో ఏవైనా లోపాలు ఉంటే సవరణలకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత లాగిన్ నుంచి వివరాలను ఈ నెల 30లోగా నమోదు చేసి తప్పులు సవరించుకోవాలని సూచించారు.

జీవవైవిధ్యం శాస్త్రంపై పరిశోధనలు జరగాలి

పెదకాకాని, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): నేటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జీవమనుగడ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో జీవవైవిధ్యంపై విస్తృత పరిశోధనలు చేసి మానవాళి సంరక్షణకు పాటుపడాలని రెక్టార్ ఆచార్య కె. రత్నషీలామణి అన్నారు. విశ్వవిద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగాల ఆధ్వర్యంలో రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ టాక్సికాలజీ, ఇమ్యునాలజీ అండ్ బయోడైవర్సిటీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిస్థితులు రోజుకు విషతుల్యంగా మారుతున్నాయని అన్నారు. వాతావరణంతో పాటు నీటి కాలుష్యం కూడా జరుగుతుండటంతో భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందన్నారు. ఇటువంటి వాటిపై విస్తృత పరిశోధనలు చేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు.

అసత్య ప్రచారాలపై కేసులు నమోదు చేయండి

వినుకొండటౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సామాజిక గౌరవ స్థానాల్లో ఉన్న నేతలపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆయుబ్‌ఖాన్, షమీమ్‌ఖాన్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ శోభన్ బాబుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌ల ఫొటోలు మార్ఫింగ్ చేసి అసత్య ప్రచారం, అసభ్య వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న షేక్ గౌస్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఐని కలిసిన వారిలో పీవీ సురేష్, పత్తి పూర్ణ, గంధం సుబ్బారావు, రియల్ ఎస్టేట్ జాని, అజీజ్, పఠాన్ దస్తగిరి, తూమాటి కాశీ విశ్వేశ్వరావు, పల్లమీసాల దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

1,01,695 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,05,694 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,01,695 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 74,693 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7000	14500	334	9000	13000
నెంబరు. 5	8500	12500	నెంబరు.5	10000	10000
273	9000	13800	273	--	--
341	8000	15200	341	7500	11700
4884	9500	13000	4884	--	--
సూపర్ 10	–	–	సూపర్ 10	–	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7000	15000	తేజ	7500	13500
బ్యాడిగి	7000	14000	బ్యాడిగి	8000	12000
దేవనూరు డీలక్స్	8000	14000	దేవనూరు డీలక్స్	10500	12000
తెల్లకాయలు	4000	10500	తెల్లకాయలు	4000	9000

ఎస్వీఎన్ కాలనీకి @ 53 ఏళ్లు

- ఎందరో వైస్ చాన్సలర్లకు నిలయంగా కాలనీ
- నాడు ఏఎన్‌యూ ఉద్యోగుల కాలనీగా
- నేడు విద్యావంతులు, ప్రముఖులకు నెలవు
- స్వాంతంత్ర్య సమరయోధుడు శివరామకృష్ణయ్యదీ ఈ కాలనీయే



ఎస్వీ ఎన్ కాలనీ మెయిన్ రోడ్డు

గుంటూరు కార్పొరేషన్, గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎస్వీఎన్ కాలనీ.. గుంటూరు, పరి సర ప్రాంతాల ప్రజలకు ఎంతో సుపరిచితమైన ఈ కాలనీకి ఎంతో చరిత్ర ఉంది. దాదాపు 53 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఈ కాలనీ ఎంతో మంది ప్రము ఖులను తనలో దాచుకుంది. మరింతో మంది ప్రముఖులకు నిలయంగా మార్చుకుంది. ఐదు దశాబ్దాల పయనంలో ఎన్నో జ్ఞాపకాలను, మరెన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది.

● ఎస్వీఎన్ కాలనీ ఏర్పడి సుమారు 53 ఏళ్లు పూర్తి కావస్తోంది. 1972లో 'దీ గుంటూరు కో ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్' వారిచే గుంటూరు శివారు ప్రాంతంలో నిర్మితమైన ఈ కాలనీ అనతికాలంలోనే ఎంతో అభివృద్ధి చెందింది. పేజ్- 1. ఫేజ్- 2 కింద రెండు దశల్లో నిర్మించిన ఈ కాలనీ ఏర్పాటైన తొలి నాళ్లలోనే విద్యావంతులు, ప్రముఖులు, విశ్వవిద్యాలయ ఉద్యోగులు వచ్చి చేరడంతో కాలనీ స్వరూపమే మారిపోయింది. ఈ కాలనీ ప్రారంభ దశలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నతోద్యోగులు, వైస్ ఛాన్స్‌లర్లు ఎక్కువమంది ఇక్కడే ఉండడంతో కాలనీకి నాగార్జున యూనివర్శిటీ కాలనీగా గుర్తింపు వచ్చింది. ప్రతి రోజూ రెండు, మూడు యూనివర్శిటీ బస్సుల్లో ఉద్యోగులు ఈ కాలనీ నుంచి తరలి వెళతారు. కాలానుగుణంగా ఎస్వీఎస్ కాలనీలో అనేక మార్పులు వచ్చాయి. అయితే ఇప్పటికీ ఆనాటి ఆనవాళ్లు పదిలంగానే ఉన్నాయి. అప్పుడు నిర్మించిన గ్రూప్ హౌసెస్ కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ చెక్కు చెదరకుండా అలాగే ఉన్నాయి. అయితే వాటిని కొంత మేరకు ఆధునికీకరించారే తప్ప అసలు నిర్మాణ స్వభావం, ఆకృతులను అలాగే ఉంచారు.

● ఎస్వీఎన్ కాలనీలో ఎందరో విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు, వ్యాపార వేత్తలు ఉన్నారు. వారిలో ప్రధానంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత వైస్ ఛాన్సలర్ ఆచార్య దావులూరి రామకోటయ్య, కృష్ణా యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మైనేని కేశవ దుర్గా ప్రసాద్, హైదరాబాద్ తెలుగు యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తూమాటి దోణప్ప, ఏఎన్‌యూ మాజీ రిజిస్ట్రార్లు ఆచార్య ఎస్వీ కృష్ణారావు, ఆచార్య సీ సుబ్బరాయుడు, ఏఎన్‌యూ విశ్రాంత ఆచార్యుడు, అన్నమయ్య సాహిత్యంపై పద కవితలు రాసిన కవి ఆచార్య ఎన్ గంగప్ప, కాలనీ మాజీ అధ్యక్షుడు, వెంకటేశ్వర స్వామి దేవస్థాన కార్యదర్శి నల్లమోతు వెంకట రత్తయ్య (ఏరిస్ రత్తయ్య), జేకేసీ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు, కాలనీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీనారాయణ, హిందూ కళాశాల పాలకవర్గం మాజీ అధ్యక్షుడు మాధవపెద్ది రాధాకృష్ణమూర్తి, విప్లవ రచయిత, ఏఎన్‌యూ చీఫ్ లైబ్రేరియన్ సుంకర కోటేశ్వరరావు, విప్లవ రచయిత్రి నల్లూరి రుక్మిణి, విప్లవ రచయిత నల్లూరి ప్రసాద్, పారిశ్రామికవేత్తలు బొమ్మిడాల బ్రదర్స్ కూడా ఈ కాలనీలోనే నివాసముంటున్నారు.

● దివంగతులైన కాలనీ ప్రముఖులు

ఈ కాలనీలో నివాసముంటూ దివంగతులైన అనేకమంది ప్రముఖులలో మాజీ మంత్రి జేఆర్ పుష్పరాజ్ ఒకరు. ఎన్టీఆర్, చంద్రబాబు క్యాబినెట్‌లలో మంత్రిగా రెండు పర్యాయాలు చేసిన ఆయన సొంత ఇల్లు కూడా సంపాదించుకోకుండా కడవరకూ అద్దె ఇంట్లోనే నివసించారు. ఆయనను అక్కున చేర్చుకున్నది కూడా ఈ కాలనీయే. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివరామకృష్ణయ్య చివరి వరకూ ఈ కాలనీలోనే నివసించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా జాతీయ స్థాయిలో 'హిందీ విశ్వ సమ్మేళన్' అవార్డు కూడా తీసుకున్న ఆయన 2022లో దివంగతులయ్యారు.

మానవవనరుల అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఐజీ



మానవ వనరుల అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రేంజీ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పక్కన ఎస్పీ సతీశ్‌కుమార్ తదితరులు

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం, భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించేందుకు మానవ వనరుల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. ఇంతవరకు పోలీస్ శాఖలో ఎన్నడూ లేని విధంగా నూతన విధానాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఉమేష్ చంద్ర భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటర్) ను బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా బాపట్ల ఎస్పీ తుషార్ డూడి, పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు, నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్, ప్రకాశం ఎస్పీ దామోదర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పోలీసు శాఖలో కూడా నైపుణ్యాభివృద్ధి అవసరం ఉందన్నారు. దానికి తగినట్లుగా పోలీస్ సిబ్బందిని తీర్చిదిద్దడానికి, వారిలో సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన మెలకువలను, ఇంగ్లీష్ భాష పట్ల మెలకువలను పెంపొందించి తద్వారా పోలీస్‌స్టేషన్లో పని సామర్థ్యాన్ని పెంచడానికి గుంటూరు ఎస్పీ చేసిన ఈ ప్రణాళిక ఎంతో ప్రశంసనీయమన్నారు. ఇంతవరకు ఎవరు కూడా ఇటువంటి వినూత్నమైన ఆలోచన చేసి ఉండలేదన్నారు. ఈ ఆలోచన తప్పకుండా గొప్ప ఫలితాలను సాధించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్పీ సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం 30 కంప్యూటర్లతో శిక్షణ ప్రారంభిస్తామన్నారు. వీటి ద్వారా కేసు చార్జ్ షీట్ తయారు చేయడానికి అవసరమైన కంప్యూటర్ టైపింగ్, ఇంగ్లీషు పరిజ్ఞానం, కంప్యూటర్ స్కిల్స్ మెరుగుపడటానికి మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పలు చట్టాలపై అవగాహన కల్పిస్తూ కోర్టు మానిటరింగ్ సిస్టమ్స్ ద్వారా కోర్టులలో కేసుల విచారణకు సంబంధించిన మెలకువలను నేర్పించడం జరుగుతుందన్నారు. ముందుగా ప్రకటించిన విధంగా ఈ కార్యక్రమానికి డీజీపీ ద్వారకా తిరుమలరావు హాజరుకావాల్సిఉంది. నరసరావుపేట వెళ్ళిన డీజీపీ తిరుగుప్రయాణంలో రావాల్సిఉండగా అత్యవసర పని నేపథ్యంలో నేరుగా రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళిపోయారు.

గోరంట్లలో చైన్ స్నాచింగ్

గుంటూరు జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోరంట్లలో బుధవారం సాయంత్రం చెన్ స్నాచింగ్ జరిగింది. గోరంట్ల బొడ్డురాయి సెంటర్‌కు చెందిన అక్కి శిరీష అనే మహిళ వాకింగ్ వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా వెంకటేశ్వర కాలనీ రెండో లైన్లోకి వచ్చేసరికి ద్విచక్ర వాహనంపై వచ్చిన అగంతకుడు ఆమె మెడలోని 3 సవర్ల బంగారపు గొలుసు తెంచుకొని ఉడాయించాడు. బాధితురాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిలకలూరిపేట బైపాస్ రోడ్డు లోని శరత్ చంద్ర కోల్డ్ స్టోరేజ్ పక్కన కాలువలో పడి గుర్తుతెలియ వ్యక్తి మృతి చెందాడు. సుమారు 40 సంవత్సరాల వయసు ఉంటుంది. ఎరుపు రంగు చొక్కా నలుపు రంగు ప్యాంటు ధరించినట్లు పోలీసులు తెలిపారు అయితే, ఆయన వారం పది రోజులుగా ఈ ప్రాంతంలో భిక్షాటన చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. లాలుపురం వీఆర్‌ఓ జాలాది మార్గరెట్ ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీలో 350 లీటర్ల డీజిల్ చోరీ

నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై వై జంక్షన్ సమీపంలో సర్వీస్ రోడ్డులో పార్కింగ్ చేసిన లారీ నుంచి సుమారు 350 లీటర్ల డీజిల్ చోరీ చేసినట్లు మిషన్ ఫారానికి చెందిన గన్నవరం ఆంజనేయులు నల్లపాడు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు గత నెల 26న వైర్ ఎలక్షన్ సమీపంలోని సర్వీసు రోడ్డులో టైర్ లారీని పార్కింగ్ చేసి వచ్చినట్లు తెలిపారు. తర్వాత రోజు వెళ్లి చూడగా 350 లీటర్ల డీజిల్ మాయమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ ఏజెన్సీ నుంచి రూ.లక్షా 77 వేలతో ఉడాయించిన ఇద్దరు

స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీ సుధాకర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నుంచి అక్కడ డెలివరీ బాయ్స్ కి పని చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు కైలాష్ ,దినేష్ రూ లక్ష 77 వేల 440 నగదుతో పారిపోయారు. శ్యామలానగర్‌కు చెందిన గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు సుధాకర్ ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకరోజు కలెక్షన్ మొత్తాన్ని జమీర్ కల్యాణ్ వసూలు చేయగా వారి నుంచి కైలాష్, దినేష్ గుంజుకుని పారిపోయారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, మాధవి, నసీర్ తదితరులు

సిటీ బస్సుల సంఖ్య పెంచేందుకు ప్రణాళిక

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు(తూర్పు), జనవరి 29(ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పబ్లిక్ ట్రాన్స్ పోర్టు వాహనాలు (సిటీ బస్సులు) ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నగరంలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు నిర్వహణ, ట్రాఫిక్ మళ్లింపుపై కలెక్టర్ ఎస్ నాగలక్ష్మితో కలిసి బుధవారం ఆయన సమీక్ష చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ సిటీ బస్సు స్టాపుల ఏర్పాటు, స్టాపింగ్ సమయం, క్రమబద్ధీకరణకు చర్యలు తీసు కోవాలన్నారు. సిటీ సర్వీసులు పెంచేందుకు రవాణా శాఖ, ఆర్టీసీ ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండు వారాల్లో అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నూతన రూట్లపై అనుమతుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. నూతన రూట్లలో ఈవీ బస్సులను మాత్రమే నడపాలని, ప్రైవేటు సిటి బస్సు ఆపరేటర్లకు సూచించారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం సమయంలో ట్రాఫిక్ మళ్ళించే రహ దారుల మరమ్మతులు, విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయా లన్నారు. కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సిటీ బస్సు రూట్ల విస్తరణ అనుమతులు రెండువారాల్లో జిల్లా రవాణా కమిటీ సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామని అన్నారు. నూతన రూట్ల అనుమతుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు డీఆర్వో ఖాజావలి, డీటీసీ సీతారామిరెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం కృష్ణకాంత్, ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ పాల్గొన్నారు.

15 నాటికి అందుబాటులో మూడు వంతెనల మార్గం

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక డొంకరోడ్డులోని మూడు వంతెనల మార్గాన్ని ఫిబ్రవరి 15 నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద ఆర్‌యూబీ పనులను కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, నగరపాలకసంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్, గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులతో కలసి బుధవారం ఆయన పరిశీలించారు. ఆర్‌యూబీ పనులు ప్రారంభించిన తర్వాత నగరపాలకసంస్థ మంచి నీటి పైప లైను లీకులు రావడంతో జాప్యం జరుగుతుందని రైల్వే అధికారులు ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ ప్రీకాస్ట్ బ్లాక్స్‌తో ఆర్‌యూబీ నిర్మాణ పని ప్రారంభమైందని, వచ్చే నెల 15 నాటికి రైల్వే పనులు పూర్తి అవ ుతాయని చెప్పారు. సుమారు 25 ఏళ్ల క్రితం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పైపులైన్ల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే అధికారులకు ఆదేశించామన్నారు. రైల్వే వంతెన పనులు ఎప్పటికీ పూర్తవుతాయన్న విషయం ప్రజలకు తెలిసేలా నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయమని అధికారులకు సూచించారు. రైల్వే ఏడీఆర్‌ఎం సైమన్, సీపీఎం మనోహరరెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ అభివృద్ధి తోరణం: ఎమ్మెల్యే నసీర్

- నెహ్రూనగర్, శారదా కాలనీల్లో రూ.91.3 లక్షల పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి గడపనూ అభివృద్ధి తోరణాలతో అలంకరిస్తానని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. నియోజకవర్గం లోని 56వ డివిజన్ నెహ్రూనగర్‌లో రూ. 67.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టులు, రూ.23.8 లక్షలతో వాటర్ పైప్‌లైన్ నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. చినుకు పడితే అడుగు తీసి అడుగు వేయ డానికి కూడా ఇబ్బందులు పడుతున్న కాలనీలను సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు వంటి విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రానికి సీఎంగా ఉంటే ప్రతి కాలనీలో కష్టాలనేవి కనిపించవని ఆయన అన్నారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికంగా రాష్ట్రం ప్రగతి పథాన నడుస్తోందని తెలిపారు. నమ్మకమైన నాయకుడు ఉంటే పెట్టుబడులు తరలివస్తాయని చెప్పడానికి చంద్రబాబే నిదర్శనమన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే ప్రణాళికాయుతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వేములకొండ శ్రీనివాస్, గుడిపల్లి వాణి, కార్పొరేట్ అయిశెట్టి కనకదుర్గ, బత్తిన శంకర్, ఎర్రగోపు నాగేశ్వరావు, సముద్రాల గణేష్, మన్నం వంశీ పాల్గొన్నారు.

చోడవరం రాజీవ్ గృహకల్పలో మౌలిక వసతులు కల్పించాలి

- జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలు



చోడవరం రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ పరిధిలోని చౌడవరం రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. చౌడవరంలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహకల్ప బ్లాక్‌ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రెండు రోజుల్లో జంగిల్ క్లియర్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గృహకల్ప ప్రాంతంలోని బోర్లకు మరమ్మతులు నిర్వహించాలని, అవసరమైతే నూతన మోటార్ల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అపార్టుమెంట్‌పైన ఉన్న నీటి ట్యాంక్ లు, వాటిలో ప్రస్తుతం వినియోగంలో ఉన్నవాటికి నీటిని పంపింగ్ చేయాలని ఏఈని ఆదేశించారు. గృహకల్ప నివాసాలకు ఆస్తి పన్ను వేసేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారిని ఆదేశించారు. చెత్త సేకరణ, డ్రెయిన్లను శుభ్రం చేయాలని, శానిటరీ ఇన్‌స్పెక్టరుని, కార్యదర్శిని ఆదేశించారు. రోడ్లపై, అపార్టుమెంట్ ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. తౌలుత శ్రీనివాసరావుతోట ప్రజారోగ్య మస్టర్ పాయిం ట్‌ని ఆయన పరిశీలించారు. ప్రజారోగ్య విభాగంలో సూపర్‌వైజర్ల పోస్టులు లేవని, డివిజన్ పరిధిలో సూపర్వైజర్లు ఉన్నారని ఇన్‌స్పెక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆ పేరుతో ఉన్న వారికి పారిశుధ్య పనులు కేటాయించాలని, లేకపోతే తగుచర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ పర్యటనలో డీఈఈ సతీష్, ఏఎంహెచ్‌ఓ ఆనంద కుమార్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రెండు నామినేషన్లు ఉపసంహరణ

గుంటూరు నగరపాలక సంస్థ స్థాయీ సంఘం (స్టాండింగ్ కమిటీ) ఎన్నికల్లో భాగంగా 57వ డివిజన్ కార్పొరేటర్ పఠాన్ రిహానా, 19వ డివిజన్ కార్పొరేటర్ తెలుకుట్ల హనుమాయమ్మలు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, స్టాండింగ్ కమిటి ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు బుధవారం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ నెల 30 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణ గడువు ఉందని, ఆ తర్వాత పోటీలో ఉండే తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తా మని, ఫిబ్రవరి 3 ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

నేటి సమస్యలకు గాంధీయిజమే పరిష్కారం

గుంటూరు కార్పొరేషన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): నేడు భారత దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి గాంధీయిజమే శరణ్యమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. గుంటూరులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో 'గాంధీజీ ఆశించిన సమాజం - నేటి పరిస్థితులు' అనే అంశంపై నిర్వహించిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ గాంధీజీ అవసరం గతం కన్నా నేడు ఎక్కువగా ఉందని, హింస, కుల, మత, ప్రాంతీయ తత్వాలు, అవినీతి, వినియోగతత్వం లాంటి సమస్యల పరిష్కారానికి గాంధీయిజం పరిష్కారాలు చూపిస్తుందన్నారు. లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచ అసమానతల ల్యాబ్ నివేదికల ప్రకారం భారత్ లో పై ఉన్న ఒక శాతం ధనవంతుల చేతుల్లో 40 శాతం సంపద, 22 శాతం జాతీయ ఆదాయం కేంద్రీకృతమై ఉందన్నారు. గాంధీయిజం అమలులో ఉండి ఉంటుంటే ఇలాంటి అసమనాతలు ఉండవన్నారు. సెంటర్ ఫర్ గాంధీయన్ స్టడీస్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ డీఏఆర్. సుబ్రమణ్యం మాట్లాడుతూ గాంధీజీ, నెహ్రూ ల భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వారిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంబేద్కర్ పీఠం రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్. శామ్యూల్ నేడు దేశంలో భౌతికంగా అంటరానితనం తగ్గినప్పటికీ, మానసిక అంటరానితనం పెరుగుతోందని, మహాత్మా గాంధీజీ తన జీవితమంతా అంటరానితన నిర్మూలన కోసం, దళితులకు దేవాలయ ప్రవేశం కోసం కృషి చేశారన్నారు. ఈ చర్చా గోష్టిలో నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, కోవిడ్ ఫైటర్స్ ముజీబ్ భాషా, మానవత సభ్యులు అలా అనంతరామయ్య తదితరులు ప్రసంగించారు.

అఖిలభారత సాహిత్య సభలను విజయవంతం చేయండి

గుంటూరు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): తిరోగమన, దోపిడీ సంస్కృతికి వ్యతిరేకంగా ప్రగతిశీల, ప్రజాస్వామ్య సంస్కృతి, విలువల స్థాపనలో భాగంగా జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో గుంటూరులో జరిగే అఖిలభారత ప్రజా సాహిత్య, కళా, సాంస్కృతిక సభను విజయవంతం చేయాలని ఏఐపీఎల్‌సీఎఫ్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవిబాబు పిలుపునిచ్చారు. గుంటూరు బ్రాడీ పేటలోని ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో బుధవారం సంస్థ ప్రతినిధులు కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

నేడు జాబ్ మేళా

గుంటూరు (విద్య) జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 30న మంగళగిరి, ఫిరంగిపురం ప్రాంతాల్లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొండా సంజీవరావు ప్రకటనలో తెలిపారు. మంగళగిరిలోని వీటి జేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల, ఫిరంగిపురంలోని లావా ఎడ్యుకేషనల్ కన్స ల్టింగ్ సర్వీసెస్, (ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాల కోసం పీ శ్రావణిని 9347372996 నంబరులో సంప్రదించాలని సూచించారు.



మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన బూర్ల రామాంజనేయులు, నసీర్, మన్నవ మోహనకృష్ణ, దేగల ప్రభాకర్

'వైసీపీ దిగజారుడు రాజకీయాలు'

గుంటూరు(తూర్పు), జనవరి 29(ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. కలెక్టరేట్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లు టీడీపీలో చేర డంపై వైసీపీ అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. నగరంలో గత ఐదేళ్లల్లో అభివృద్ధి లేదని, కేవలం 'దోచుకోవడం...దాచుకోవడం' మాత్రమే ఉందని ఆరోపించారు.వైసీపీ విచిత్రపోకడలతో నగర పాలక సంస్థ సర్వనాశన మైందని, అందుకే వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలోకి వస్తున్నారని అన్నారు. బుర్ర ఉన్నవాళ్లు ఎవ్వరూ కార్పొరేటర్లను కొనుగోలు చేయరని, వైసీపీ వాళ్లు మాత్రమే ఇలాంటి బుద్ధితక్కువ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబుకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. సమావేశంలో ఎమ్మె ల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కార్పొరేటర్ రిహానా



కార్పొరేటర్ రిహానాకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నసీర్

గుంటూరు కార్పొరేషన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): నగ రంలో వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. టీడీపీ ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధిప నులకు ఆకర్షితులై వైసీపీకి చెం దిన కార్పొరేటర్లు తెలుగుదేశం లోకి క్యూ కడుతున్నారు. 57వ డివిజన్‌కు చెందిన మహిళా కార్పొరేటర్ పఠాన్ రిహానా టీడీపీలో చేరారు. టీడీపీ కార్యాలయంలో బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, టీడీపీ నాయకులు భరత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో రిహానా మాట్లాడుతూ గుంటూరులో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని నేడు చూస్తున్నామని అన్నారు. అందుకే వైసీపీని వీడుతున్నట్లు చెప్పారు. కాగా, ఇప్పటికే 40వ డివిజన్ కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, 31వ డివిజన్ కార్పొరేటర్ అంగుదుల సంతోష్, 27వ కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, 26 వ కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవి టీడీపీలో చేరారు.

కోవెలమూడి నానిని కలిసిన తిరుపతిరావు



తిరుపతిరావును సన్మానిస్తున్న కోవెలమూడి నాని

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడుగా నియమితుడైన చెరుకూరి తిరుపతి రావును టీడీపీ జోన్-5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) సన్మానించారు. జిల్లా అధ్యక్షుడిగా తిరు పతిరావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం స్థానిక అశోక్‌నగర్ ఒకటో లైన్‌లోని నాని కార్యాలయానికి వచ్చి ఆయనను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా తిరుపతిరావును సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ సీని యర్ నాయకుడు మాధవరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతరావు, పాకలపాటి శ్రీకాంత్, పోపూరి నరేంద్ర పాల్గొన్నారు.

'కోడ్'తో ప్రారంభోత్సవానికి బ్రేక్



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బుడంపాడు సబ్‌స్టేషన్

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఏపీ సీపీడీసీఎల్ గుంటూరు టౌన్-1 డివి జనల్ పరిధిలోని బుడంపాడులో పూర్తయిన 33కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఇప్పటికే సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేసుకోవడంతో ఈనెల 30న ప్రారంభోత్సవం చేయాలని సీపీ డీసీఎల్ అధికారులు ముహూర్తం ఖరారు చేశారు. ఈ మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేతుల మీదుగా దీని ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం మధ్యాహ్నానికి ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడింది. దీంతో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో సబ్‌స్టేషన్ ప్రారంభోత్సావానికి బ్రేక్ పడినట్లయింది. ఎమ్మెల్యే ఇతర పెద్దలతో సబ్‌స్టేషన్ ప్రారంభించాలని సీపీడీసీఎల్ అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. సబ్‌స్టేషన్‌లో ఏర్పాట్లుతో పాటు ఫ్లెక్సీలు కూడా సిద్ధం చేశారు. ఇదిలా ఉంటే బుడంపాడుతో పాటు రూరల్ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో ప్రయోజనకరగా ఉండే బుడంపాడులో సబ్‌స్టేషన్ ప్రారం భోత్సవంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి సదరు సబ్‌స్టేషన్‌ను ఏనాడో ప్రారంభించాల్సి ఉంది. కానీ ఎందుకు అధికారులు తాత్సారం చేశారో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. దీనిపై ఆ శాఖ వర్గాల్లో భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో అధి కారుల నిర్లక్ష్యంపై డిసెంబరు 25వ తేదీన ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో 'బుడంపాడు సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం ప్రశ్నార్థకమేనా' అనే శీర్షికన ప్రత్యేక కథనం కూడా ప్రచురితమైంది. నెల రోజులు గడిచినా అధికారులు పెడచెవిన పెట్టారు. కనీసం ప్రారంభోత్సవానికి గల జాప్యంపై ఏ ప్రకటన కూడా చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. గురువారం ప్రారంభోత్సవం ముహూర్తం ఖరారు చేయగా ఈలోగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో అది కాస్త నిలిచిపోయింది.



కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన నూనెగుండం చెరువు

అభివృద్ధి పనులు..
నిరుపయోగం

● అమరావతికి గతంలో హెరిటేజ్, ప్రసాద్ నిధులు
● సుమారు రూ.60 కోట్లతో పనులు పూర్తి
● వైసీపీ హయాంలో పట్టించుకోని వైనం
● వారసత్వ కేంద్రంలో పర్యాటక పడక

గత ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వారసత్వ కేంద్రంగా ఎంపికైన అమరావతిని హెరిటేజ్, ప్రసాద్ పథకాల నిధులతో అభివృద్ధి పనులు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ తన హయాంలో పట్టించుకోలేదు. దీంతో, పర్యాటకంగా మరింతగా అభివృద్ధి చెందాల్సిన అమరావతి కళావిహీనమైంది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించి అమరావతికి పూర్వపు వెలుగులు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

అమరావతి, జనవరి 29(ఆంధ్రజ్యోతి): గత ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న పల్నాడు జిల్లా అమరావతిని వారసత్వ కేంద్రంగా గుర్తించింది. దాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం హెరిటేజ్, ప్రసాద్ పథకాల ద్వారా సుమారు రూ.60 కోట్లు మంజూరు చేసింది. ఈ అభివృద్ధి పనులకు అప్పటి ఉపరాష్ట్రపతి వెంక య్య నాయుడు చేతులమీదుగా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. కేంద్ర ప్రభుత్వం హెరిటేజ్ పథకానికి రూ.20 కోట్లు, ప్రసాద్ పథకానికి రూ.22 కోట్లు, బుద్ధిస్ట్ సర్క్యూట్ పథకం నుంచి రూ.15 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో అమరావతిలో వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేసి ఐదేళ్లు దాటింది. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి రావడం, ఇక్కడ జరిగిన అభివృద్ధి పనులను గాలికి వదిలేసి నిరుపయోగంగా మార్చింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమరావతిని పర్యాటకం ప్రాంతంగా మార్చ డంతో దేశ,విదేశీలయులను ఆకర్షించింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకంతో పర్యాటకం పడకేసింది.

హెరిటేజ్, ప్రసాద్ పథకాల ద్వారా జరిగిన అభివృద్ధి పనులు ప్రస్తుతం వాటి దుస్థితి ఈ విధంగా ఉంది. హెరిటేజ్ నిధులు రూ.20 కోట్లతో అమరావతిలోని ప్రధాన వీధులలో పాత్‌వే, పాత్‌వేకు ఐరన్ రైలింగ్, ప్రధాన వీధిలో ఓ వైపు మురుగుకాలువ అభివృద్ధి, సీసీ రహదారులు నిర్మించారు. ఇందులో, ధరణికోటలోని నూనెగుండం చెరువు అభివృద్ధి పేరుతో చెరువు చుట్టూ పాత్‌వే, బోటు షికారుకు జెట్టి, టాయిలెట్స్, దుకాణ సముదాయం, పార్కింగ్, చెరువు చుట్టూ పెన్సింగ్ పనులు రూ. 6.5 కోట్లతో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. అక్కడ ముళ్లకంపలు, సమీప గృహాల వారు వారి పశువుల పెంట దిబ్బలు వేసి ఆక్రమించుకున్నారు. దుకాణాలు, మందుబాబులకు ఆవాసంగా మారింది.

ప్రసాద్ పథకం ద్వారా మంజూరైన నిధులతో అమరేశ్వరాలయంలో గ్రానైట్ ఫ్లోరింగ్, అమరేశ్వర, ధ్యానబుద్ధ పుష్కరఘాట్‌లకు గ్రానైట్, బలుసులమ్మ ఆలయం వద్ద అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, అమరావతికి వచ్చే నాలుగు ప్రధాన రహదారులలో స్వాగత ద్వారాల పనులు పూర్తి చేశారు. అమరేశ్వరస్నాన ఘాట్‌లో సుమారు 7.కోట్లతో లేజర్ షో ఏర్పాటు చేయగా కృష్ణానదిలో వచ్చిన వరదలకు లేజర్‌షో పరికరాలు నీటిలో కొట్టుకుపోయాయి. వాటిలో కొన్ని పరికరాలు తీసుకువచ్చి ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు సమీపంలో నిర్మించిన బుద్ద వనంలో వాటర్‌ఫౌంటెన్, లేజర్‌షో ఏర్పాటు చేశారు.

ధ్యాన బుద్ధ ప్రాజెక్టులో గ్లోబు లేజర్‌షో ఏర్పాటు చేసిన కొన్ని నెలలకే అది కూడా మూలన పడింది. వీటతో పాటు అమరావతి ప్రధాన వీధులలో పాత్‌వే వెంబడి ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు ఒక్కరోజూ వెలిగిన పాపాన పోలేదు. అవికూడా శిధిలావస్థకు చేరాయి.

బస్టాండ్ ఎదురుగా ఉన్న కాలచక్రమ్యూజియంను భవానీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.7 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వైసీపీ అధికారంలోకి రాగానే నిలిచిపోయాయి. అందులోని హరిత హోటల్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేసి మ్యూజియం పరిసరాలను అపరిశుభ్రంగా చేశారు.

టీడీపీ పాలనలో ప్రరంభించిన బుద్ధిస్ట్ సర్క్యూట్ పథకం నిధులతో ధ్యానబుద్ధ ప్రాజెక్టు ఎదురుగా బుద్ధవనం పేరుతో ధ్యానమందిరం, ఆడిటోరియం, టూరిస్టు ఎమ్యూనిటీ భవనం, ఫుడ్‌కోర్టు, ఓపెన్ ఆడిటోరియం, ల్యాండ్ స్కేపింగ్, పార్కింగ్, పాత్‌వే పనులు వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తయ్యాయి. అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అయితే, ఈ కట్టడాలు కూడా నిరుపయోగంగానే మిగిలాయి.

ఈ విషయమై టీడీపీ కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే, వారసత్వ అమరావతి నిలుస్తుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పర్యాటక శాఖ ఎండీ కే ఆమ్రపాలి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీసుకువెళ్లాలని అమరావతికి పర్యా టకంగా పూర్వవైభవం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



ధ్యానబుద్ధ ప్రాజెక్టులో నిరుపయోగంగా గ్లోబ్ లేజర్‌షో



రూ.7 కోట్లతో చేపట్టిన పనులు మధ్యలో నిలిపివేసిన కాలచక్ర మ్యూజియం



కాలచక్ర మ్యూజియంలోని బుద్ధవనం దుస్థితి



నూనెగుండం చెరువు ప్రాంగణంలో నిర్మించిన దుకాణ సముదాయం దుస్థితి



నిరుపయోగంగా ఉన్న బుద్ధవనం భవనాలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక 27న

(5వ పేజీ తరువాయి)

ఎలక్షన్ కోడ్ అమలులో ఉం టుంది. కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. ఏలూరు జిల్లాకు సంబంధించి నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు.

ఈసీ నిబంధనలు ఇలా..

ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు జిల్లాల్లో అధికారిక పర్యటనలు చేసుకోవచ్చు. అయితే విద్యా సంస్థలకు సంబంధించి ఎలాంటి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పునాదిరాళ్లు వేయరాదు. ఎన్నికల కార్యక్రమాలను అధికారిక పర్యటనలో కలుపుకోరాదు. పట్టభద్రులను ఆకర్షించే ఎలాంటి కొత్త కార్యక్రమం, విధానం ప్రకటించరాదు. ఏ హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారి/ఉద్యోగి అయినా మంత్రుల సమావేశాలకు పిలవకూడదు. ఎవరైనా అధికారి మంత్రులను కలిస్తే కోడ్ ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటారు. పైలట్ కార్లను వినియోగించరాదు. మంత్రుల పర్యటనలు, బహిరంగ ప్రదేశాల్లో సభలు, సమావేశాలను ప్రత్యేకంగా వీడియోగ్రఫీ చేయాల్సిందిగా ఈసీ ఆదేశించింది. ఇలా చిత్రీకరించిన వీడియోలను ప్రతీ రోజు ఎన్నికల పరిశీలకుడు పరిశీలిస్తారు. బహిరంగ ప్రదేశాలు, హెలిప్యాడ్‌ల కేటాయిం పుల్లో పక్షపాతం ఉండరాదు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులకు సంబంధించి కొత్తగా మంజూరు చేయరాదు. రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బదిలీలను ఎన్నికలు ముగిసేవరకు పూర్తిగా నిషేధించాలి. ఒకవేళ గతంలో బదిలీ చేసి ఉన్నా ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్న తర్వాతనే తదుపరి చర్య లు చేపట్టాలి. నల్లధనం ప్రవాహం జరగకుండా అరికట్టాలి. ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేం దుకు ఎంసీఎంసీని నియమించాలి. ఎన్నికల ప్రచార సామగ్రి, ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. గంపగుత్తగా ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు పంపేందుకు కూడా ముందస్తు అనుమతి తీసుకోవాలి.

చేయదగినవి

● రాజకీయ పార్టీలు, అభ్యర్థులు గతంలో చేసిన వాగ్దానాలు, విధానాల, హామీలపై మాత్ర మే విమర్శలు చేయవచ్చు. ● సమావేశాలకు పోలీసుల నుంచి ముందస్తుగా అనుమతి తీసు కోవాలి. ● లౌడ్ స్పీకర్ల వినియో గానికి కూడా అనుమతి తీసుకోవాలి. ● సభలు, సమావేశా లకు ఎవరైనా ఆటంకాలు కలిగిస్తుంటే పోలీసుల సహకారం తీసుకోవాలి. ● ట్రాఫిక్ నిబంధన లను తూచ తప్పకుండా పాటించాలి. ● ఎన్ని కల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ గుర్తింపు కార్డులు ధరించాలి.● ఎలాంటి ఫిర్యాదులన్నా ఎన్నికల అధికారి/ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావొచ్చు. ● పోలింగ్‌కు తేదీకి 48 గంటల ముందు ఇతరులు వారి స్వస్థ లాలకు వెళ్లిపోవాలి.● అభ్యర్థులు ఒక రోజులో 10వేల నగదు కంటే ఎక్కువ చెల్లింపు చేయరాదు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంతో ఒప్పందం

లాంఫాం(తాడికొండ), జనవరి 29(ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా ఒప్పందాలు చేసుకుంది. బుధవారం లాంఫాంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలోని వ్యవసాయ స్థితిగతులు, పంటలు, పంటల్లో సమస్యలు దాదాపుగా ఫ్లోరిడాలో కూడా సమానంగా ఉన్నాయనే కారణంతో ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ఒప్పందాలు చేసుకుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ల విషయంలో పరిశోధనలు చేయాలని, విద్యార్థుల మార్పిడి ప్రక్రియ కొనసాగించేలా ఒప్పందాలు చేసుకున్నారు. అనంతరం విశ్వవిద్యాలయంలోని డ్రోన్ సెంటర్, ఇతర విభాగాలను సందర్శించారు. విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన వారిలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ నాచురల్ రిసోర్సెస్ జె.స్కాట్ ఏంగిల్, అసోసియేట్ వీపీ, డైరెక్టర్ ఆఫ్ గ్లోబల్ ఫుడ్ సిస్టమ్స్ ఎడ్‌బోలా టీ.ఎడ్‌సోగన్, అగ్రిబయాలాజికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌గోపాల్ కాకాని, అగ్రి బయాలాజికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ జస్మీత్ జడ్జ్, గ్లోబల్ ఫుడ్ సిస్టమ్స్ ఇన్‌స్టిట్యూట్, సాయిల్ వాటర్, ఇకోసిస్టమ్స్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఆండ్రూ ఓగ్రామ్‌లు ఉన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.రామచంద్రరావు, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ ఏ.మణి, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పీవీ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించిన యూనిర్సిటీ ఆఫ్ ప్లోరిడా ప్రతినిధులు

న్యాయమూర్తులకు పదోన్నతులు

గుంటూరు(లీగల్), జనవరి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 15 కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిలుగా పనిచేస్తున్న న్యాయమూర్తులకు జిల్లా జడ్జిలుగా పదోన్నతి కల్పించి వారిని మరో కోర్టుకు బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి గుంటూరులోని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా పనిచేస్తున్న టీ లీలావతిని పదోన్నతిపై కర్నూలు ఫ్యామిలీ కోర్టులో అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న ఏ పూర్ణిమను పదోన్నతి పై మచిలీపట్నంలోని ఆరవాదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. ప్రస్తుతం ఒంగోలులోని న్యాయసేవాధికార సంస్థలు కార్యదర్శిగా పనిచేస్తున్న కె శ్యాంబాబును పదోన్నతిపై బాపట్లలో ఖాళీగా ఉన్న 6వ అదనపు జిల్లా కోర్టుకు అదనపు జిల్లా జడ్జిగా నియమించారు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

వాహన చోదకుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

శిరస్త్రాణం, సీట్‌బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలి

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు(తూర్పు), జనవరి 29 (ఆంధ్ర జ్యోతి): రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్య తగా భావించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూ నికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో సదస్సు, గుంటూ రు నగరంలో ర్యాలీ జరిగింది. సదస్సులో పెమ్మ సాని ప్రసంగిస్తూ రహదారి నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. రోడ్డుపై రెడ్‌సిగ్నల్ కుటుం బానికి ఆనందమిచ్చే గ్రీన్‌సిగ్నల్ అని అన్నారు. శిరస్త్రాణం ధరించడం ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే కిరీటమని, డ్రైవింగ్ చక్రం జీవితాన్ని కాపాడే సుదర్శన చక్రమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట ప్రణాళికలు రూపొందిం చాలని అధికారులకు సూచించారు. బైక్ రైసింగ్ గాకుండా రన్నింగ్ రేస్‌లో పాల్గొని సామర్థ్యాలు నిరూపించు కోవాలని యువతకు సూచించారు. కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ రహదారి నియమాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే లక్ష్యంతో భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. మైనర్లు ప్రమాదకరంగా వాహ నాలు నడుపుతున్నారన్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా చని పోతే వారి వారి కుటుంబాల పరిస్థితి తారుమారు అవుతుందన్నారు. జిల్లాలో గత సంవత్సర కాలంగా 607 రహదారి ప్రమాదాలు జరిగితే, అందులో శిరస్త్రాణం, సీట్‌బెల్ట్ లేకపోవడంతోనే ఎక్కువ మంది మృత్యువాత పడ్డారన్నారు. శిరస్త్రాణం లేకుండా ప్రయాణిస్తే రూ.వెయ్యి జరిమానాతో పాటు, మూడు నెలలు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబం ధనలు ఉల్లంఘించే వారి ఫొటో తీసి ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులో తీసుకువస్తా మన్నారు. సభలో ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, రాష్ట్ర టెక్నా లజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొని రహదారి భద్రతపై ప్రసంగిం చారు. అనంతరం యువత, విద్యార్థులతో రహదారి భద్రత ని బంధనలు ఖచ్చితంగా పాటి స్తామని ప్రతిజ్ఞ చేయించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, కమిషనర్ శ్రీనివాసులు ఎమ్మెల్యేలు రామాంజనేయులు, శ్రావణ్‌కుమార్, మాధవి తదితరులు

శిరస్త్రాణంపై అవగాహన ర్యాలీ

సమావేశం అనంతరం రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శిరస్త్రాణంపై ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని పెమ్మసాని, ప్రారంభించారు. అనంతరం హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, డీఆర్వో ఖాజావలి, జిల్లా ఉప రవాణా కమిషనర్ కే సీతారామిరెడ్డి, గుంటూరు, తెనాలి ఆర్డీవోలు సత్యనారాయణ ప్రసాద్, శ్రీహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పునాదుల్లో నీటిని తోడే పనులు

నాలుగో టవర్ వద్ద బయట పడిన నేల



నీరు బయటకు తోడేయటంతో నాలుగో టవర్ పునాదుల వద్ద బయటకు కనబడుతున్న నేల

తుళ్లూరు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ ఐదు టవ ర్‌ల నిర్మాణం కోసం గత టీడీపీ ప్రభుత్వంలో భారీ పునాదుల(రాఫ్ట్)తో ఫౌండేషన్ పనులు పూ ర్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు పునాదులను నీటిలో నానబెట్టింది. 20 అడుగులు నీటిలో పునాదులున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు అమ రావతి అభివృద్ధి పనులు పునఃప్రారంభంపై దృష్టి సారించారు. ఐదు టవర్లలో నీటిని తోడి నిర్మాణాలు ప్రారంభించాలని ఆదేశాలివ్వటంతో పునాదుల్లో నీటిని తోడేసే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మొదటి వారంలో ఒకటి, రెండు టవర్ల పునాదుల్లో నీటిని పూర్తిగా తోడేశారు. బుధవారం నాటికి మూ డు టవర్లలో నీటిని బయటకు పంపించే పనులు తుదిదశకు చేరుకు న్నాయి. పునాదుల పక్కన నేల కనబడుతోంది. నాలుగు రోజుల్లో మిగిలిన నీటిని కూడా బయ టకు పంపి నిర్మాణాలు చేయడానికి వీలుగా తయారు చేస్తామని సీఆర్డీఏ అధికారులు చెపుతు న్నారు. ఫిబ్రవరి రెండోవారంలో రాజధాని పనులు ప్రారంభమవుతాయని ఇటీవల పునాదుల్లో నీటినితోడే పనులు పరిశీలించిన మంత్రి నారాయణ ప్రకటించిన సంగతి తెలిసిందే.



వాక్యోపదేశం చేస్తున్న శామ్యూల్ కిరణ్

నమ్మకమైన సేవకు ప్రతిఫలం ఆనందమే

పెదకాకాని, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవ ఆధ్యాత్మిక సంఘ అభివృ ద్ధికి, మానవాళి సంక్షేమానికి చేస్తున్న నమ్మకమైన సేవకు ప్రతిఫలంగా దేవుడు తన ద యాకిరీటం, ఆనంద కిరీటం ప్రతి ఒక్కరికీ అందజేస్తారని బైబిల్ మిషన్ అధ్యక్షుడు, మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివ ర్సిటీ ఎదుట గత నాలుగు రోజులుగా జరుగుతున్న బైబిల్ మిషన్ మహోత్సవా లు బుధవారంతో ముగిశాయి. ముగింపు ప్రార్థనలో శామ్యూల్ కిరణ్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు మహోత్సవాలు దేవునికి మహిమకరంగా, ప్రజలందరికీ దీవెనకరంగా కొనసాగాయని అన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని దయలో వర్ధిల్లాలని అన్నారు. దైవ ప్రార్థన, దేవుని దీవెనలు, పరిశుద్ధుల ఆశీర్వాదాలతో ఈ సంవత్సరం మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఫాదర్ ఎం.దేవదాస్ మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితంలో కూ డా దేవదాస్ మాట ప్రోత్సాహం ఇచ్చిందని, క్రైస్తవ ఆధ్యా త్మిక శోభను సంతరించుకున్న బైబిల్ మిషన్ మహోత్స వాల దీవెనలు ప్రతి ఇంటికి చేరాలని ఆకాంక్షించారు.

వచ్చే మహోత్సవాల తేదీల్లో మార్పు

బైబిల్ మిషన్ అధికారుల సమ్మతితో 2026 బైబిల్ మిషన్ మహోత్సవాల నిర్వహణ తేదీలు స్వల్ప మార్పులు ఉన్నట్లు జె.శామ్యూల్ కిరణ్ వెల్లడించారు. ఆది, సోమ వారం దృష్టిలో పెట్టుకొని జనవరి 25 నుంచి 28వ తేదీ మధ్యాహ్నం వరకు సభ నిర్వహించాలని నిర్ణయించారు.

సీఎం చంద్రబాబు ప్రత్యేక కృతజ్ఞతలు

మహోత్సవాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ జె.శామ్యూల్ కిరణ్ హృదయ పూర్వక ధన్య వాదాలు తెలి పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జిల్లా యంత్రాంగానికి, వివిధ కమిటీ సభ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు. అనంతరం బైబిల్ మిషన్ మహోత్సవాల నివేదికను అందజేశారు. కార్యక్రమంలో బైబిల్ మిషన్ అధి కారులు, సెక్రటరీ కె. ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రట రీలు డి.సుధాకర్, జె.ఆగమనరావు, ఎం.రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు,సేవకులు పాల్గొన్నారు.



మహోత్సవాలు ముగియడంతో తిరుగు ప్రయాణమైన భక్తులు

పశ్చిమ డెల్టా కాల్వకు 1816 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకాల్వకు 1816 క్యూసెక్కుల సాగునీటిని బుధవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటి మట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 106 క్యూసెక్కులు, రేపల్లె కాల్వకు 163 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 243 క్యూసెక్కులు, పశ్చిమ కాల్వకు 176 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 51 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 514 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

149 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో 149 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 9,000, గరిష్ఠధర రూ.11,000, మోడల్‌ధర రూ.11,000 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.9,000, గరిష్ఠధర రూ.11,000 మోడల్‌ధర రూ.11,000 పలికాయి.

మానవ వనరుల శిక్షణ కేంద్రం ఏర్పాటు

● ప్రారంభించిన రేంజ్ ఐజీ త్రిపాఠి

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పోలీస్ సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం, భాషా ప్రావీణ్యాన్ని పెంచేందుకు మానవ వనరుల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. ఇంతవరకు పోలీస్‌శాఖలో ఎన్నడూ లేనివిధంగా నూతన విధానాన్ని ఎస్పీ సతీష్‌కుమార్ అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఉమేష్‌చంద్ర భవనం నందు నూతనంగా ఏర్పాటు చేసిన 'మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్)' ను ఐజీ త్రిపాఠి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ, పల్నాడు ఎస్పీ కంచి.శ్రీనివాసరావు, నెల్లూరు ఎస్పీ కృష్ణ కాంత్, ప్రకాశం ఎస్పీ దామోదర్ తదితరులు హాజరయ్యారు.


29 బస్తాల పీడీఎస్ రైస్ స్వాధీనం

తుళ్లూరు(వెంకటపాలెం), జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని వెంకటపాలెంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో తుళ్లూరు ఎస్ఐ కొండలు 29 బస్తాల పీడీఎస్ రైస్ (రేషన్ బియ్యం) పట్టుకున్నారు. సీడ్ రోడ్డుకు వెళ్లే మార్గంలో రైస్ నిల్వ చేసినట్టు పోలీసులకు సమాచారం అందటంతో రేకుల షెడ్డులో నిల్వ చేసినటువంటి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వాటికి సంబంధించి వ్యక్తులు ఎవరూ అక్కడ లేకపోవటంతో బియ్యాన్ని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు. 11 క్వింటాళ్ల వరకు ఉండవచ్చని ఆయన తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై కఠినంగా వ్యవహరిస్తామని సీఐ హెచ్చరించారు.

నివేశన పట్టాల కోసం ధర్నా

మంగళగిరి సిటీ, జనవరి 29(ఆంధ్రజ్యోతి): స్థానిక రత్నాలచెరువు ఏరియా సర్వే నెంబరు 134లో యాభై ఏళ్లగా స్థిర నివాసం ఉంటున్న పేదలకు అభ్యంతరాలను తొలగించి నివేశన పట్టాలను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యాన బుధవారం ఆ ప్రాంత సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులకు నివేశన పట్టాలను ఇప్పిస్తామంటూ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని వెంటనే కార్యరూపంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సచివాలయ అధికారులకు సీపీఎం నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం చంద్రరావు, కే వెంకటేశ్వరరావు, జే శివభవన్, నారాయణ, బీ స్వామినాథ్, ఐ విజయలక్ష్మి, పీ ఆదినారాయణ, గోలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు డైరీ ఆవిష్కరణ



పోలీసు డైరీని ఆవిష్కరిస్తున్న కమాండెంట్ కే నగేష్ తదితరులు

మంగళగిరి సిటీ, జనవరి 29(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పోలీసు అసోసియేషన్ ఆధ్వర్యాన రూపొందించిన డైరీని బుధవారం ఆ బెటాలియన్ కమాండెంట్ కే నగేష్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ డీ ఆశీర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్ హనుమంతు, బెటాలియన్ అధికారి కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు పున్నారావు మృతి

తుళ్లూరు, (శాఖమూరు), జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని శాఖమూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కాకుమాను పూర్ణచంద్రరావు (పున్నారావు) (49) గుండె సంబంధించిన సమస్యతో మంగళవారం హైద్రాబాద్‌లో ఓ ప్రవేటు ఆస్పత్రిలో మృతి చెందారు. మొదటి నుంచి ఎన్టీఆర్ అభిమానిగా కొనసాగుతూ టీడీపీకి క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఆయన స్వగ్రామం శాఖమూరులో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. మృత దేహాన్ని రైతు జేఏసీ సమన్వయ కమిటీ సభ్యుడు పువ్వాడ సుధాకరరావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఆర్థల సదాశివరావు, నియోజకవర్గ టీడీపీ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ నెలకుదిటి చంద్రశేఖర్ (చందు) రాయపూడి ఎత్తిపోతల పథకం మాజీ అధ్యక్షుడు తరిగోపుల సాంబశివరావు, నాయకులు కాకుమాను చెన్నారావు. గోపి, ఉప్పలపాటి సాంబశివరావు, జమ్ముల అనిల్, ఆర్థల సుబ్బయ్య, పున్నారావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు.

బస్టాండ్ ఉన్నా.. నిరుపయోగమే...

● ఆవరణను కమ్మేసిన ముళ్ల చెట్లు
● అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా
● పట్టించుకోని అధికారులు
● అవస్థలు పడుతున్న ప్రయాణికులు





నిర్మానుష్యంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్, ముళ్ల పొదల్లో ఉన్న మరుగుదొడ్లు, మంచినీటి కుళాయిలు

పెదనందిపాడు, జనవరి, 29 (ఆంధ్రజ్యోతి): లక్షలు వెచ్చించి నిర్మించిన నిర్మించిన బస్టాండ్‌ను అధికారులు లక్షణంగా వదిలేశారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖమయం అని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చేస్తున్న ఊకదంపుడు ప్రచారాలు ఆచరణకు నోచుకోవడం లేదు. ఆర్టీసీ ప్రయాణమంటేనే ప్రయాణికులు విసుగుచెందుతున్నారు. పెదనందిపాడులోని ఆర్టీసీ బస్టాండ్‌లో వసతుల లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గత పాలకులు చేసిన తప్పిదాలు ప్రయాణికుల పాలిట శాపాలుగా మారాయి. సరైన సౌకర్యాలు లేకపోవడంతో బస్టాండ్‌లోకి బస్సులు కానీ ప్రయాణికులు కానీ వెళ్లలేని పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వం రోడ్డురవాణా సంస్థకు ఎటువంటి నిధులు కేటాయించి అభివృద్ధి చేయకపోవడంతో మరింత దయనీయంగా మారింది. ఈ ప్రాంతం రెండు జిల్లాలకు సరిహద్దు ప్రాంతం కావడంతో సుమారు మూడు దశాబ్దాల క్రితం బస్టాండ్ నిర్మించేందుకు దాతలు ముందుకు వచ్చారు. 1989లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా మంత్రి ఆరేటి కోటయ్య చొరవతో 2 ఎకరాల విస్తీర్ణంలో బస్టాండ్ నిర్మించారు. అయితే కాలానుగుణంగా అభివృద్ధి చెందాల్సిన బస్టాండ్ వసతుల లేమితో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఆరు ప్లాట్ ఫారాలు, 6 దుకాణాలు ఉండేవి. బస్టాండ్‌లోకి బస్సుల రాకపోకలు స్తంభించడంతో దుకాణాలను లీజ్‌కు తీసుకునేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి. గత ప్రభుత్వం ఉన్న బస్టాండ్‌ను అభివృద్ధి చేయకుండా, ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు కొంత స్థలాన్ని టెండర్ల ద్వారా సొంత పార్టీ నేతలకే కేటాయించి షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మాణాలు చేపట్టారు. ఈ నిర్మాణంతో ఉన్న బస్టాండ్ కాస్తా మూసుకుపోయింది. దీంతో అసాంఘిక కార్యాకలాపాలు, మందుబాబులకు అడ్డాగా మారింది.



పాతబస్టాండ్ సెంటర్లోనే రివర్స్ చేసుకుంటున్న ఆర్టీసీ బస్సులు

లోపలికి బస్సులు రాలేవు

తమిళనాడుకు వెళ్లే వందల కిలోమీటర్లు తగ్గుతాయని ఈ ప్రాంతంగుండా వేలాది కార్లు, బస్సులు కూడా ఇటుగుండానే వెళ్తంటాయి. మూడు జిల్లాలకు వెళ్లేందుకు ఈ రహదారి ఎంతో కీలకం. గుంటూరు, చీరాల, బాపట్ల, చిలకలూరిపేట వంటి పట్టణాలకు మధ్యస్తంగా ఉంటుంది. ఈ బస్సులు బస్టాండ్‌లోకి వెళ్లలేక డ్రైవర్లు సైతం పాతబస్టాండ్ సెంటర్లోనే వెనుదిరిగి వెళ్లిపోతుంటారు. అక్కడ ప్రయాణికులకు ఎలాంటి వసతులు లేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం దృష్టిసారించేనా..

బస్టాండ్‌లో వసతుల లేమి, అధికారుల నిర్లక్ష్య ధోరణి, సరిపడా బస్సులు రాకపోవడం వంటి సమస్యలపై ఈ ప్రాంత ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వమైనా బస్టాండ్ ఆధునికీకరణపై దృష్టి సారిస్తుందేమోనని ఆశతో ఎదురుచూస్తున్నారు.

బస్టాండ్‌లోకి బస్సులు వచ్చేలా చూడాలి



- కమ్మ సురేష్, నాగులపాడు

బస్టాండ్‌లోకి బస్సులు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలి. పాతబస్టాండ్ సెంటర్లోనే వెనుతిరగుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. బస్సుల ఎక్కాలంటే పాతబస్టాండ్ సెంటర్‌కు పరుగులు తీయాల్సి వస్తోంది. తీరా అక్కడికి వెళ్లే ఏ సమయానికి బస్సులు వస్తాయో, ఏ సమయానికి వెళ్తాయో అనే షెడ్యూల్ పట్టికలు కూడా లేవు. సమాచారం తెలిపేవారు కూడా లేకపోవడంతో గంటల తరబడి ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది.

బస్టాండ్ వినియోగంలోకి తేవాలి

- మేడిద శ్రీనివాసరావు, పెదనందిపాడు



బస్టాండ్‌లో వసతులు ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. ఆవరణలో గుంతలు పూడ్చివేసి, తాగునీరు, మరుగుదొడ్లు, ప్లాట్‌ఫారమ్‌లకు మరమ్మతులు చేపట్టాలి. కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలి.

సీసీఆర్‌సీ కార్డుల ద్వారా బ్యాంకు రుణాలపై రైతుల అనాశక్తి

ప్రత్తిపాడు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సీసీఆర్‌సీ కార్డుల ద్వారా రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వడంపై రైతులు అనాశక్తి చూపించారు. తమ భూమిని కౌలుకు తీసుకున్న రైతు తీసుకున్న రుణం చెల్లించకపోతే ఎవరు బాధ్యులంటూ బ్యాంకర్లను, వ్యవసాయశాఖ అధికారులను ప్రశ్నించారు. ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సీసీఆర్‌సీ కార్డుల ద్వారా బ్యాంకు రుణాలు ఇప్పించడంపై బ్యాంకర్లతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను చైతన్యపరిచి తీసుకున్న రుణాలకు భూయజమానులకు ఎలాంటి సంబంధం లేదని, భూయజమానులు కౌలు రైతులకు రుణాలు ఇప్పించేందుకు ఒప్పుకోవాలంటూ బ్యాంకర్లు అధికారులు కోరారు. అందుకు కొందరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఒక కౌలు రైతు తీసుకున్న రుణం చెల్లించకపోతే వచ్చే ఏడాది అదే పొలం వేరే కౌలు రైతు తీసుకుంటే వారికి రుణం ఇస్తారా అంటూ ప్రశ్నించారు. అందుకు బ్యాంకర్లు ఇవ్వడం కుదరదని, ఆ పొలం ఆన్‌లైన్‌లో ఉంటుంది కాబట్టి అప్పు క్లియర్ అయ్యే వరకు రుణాలు ఇవ్వడం కుదరదన్నారు. అలాంటప్పుడు నష్టపోయేది భూ యజమానులే కదా.. అమ్ముకోవాలన్నా అప్పు కనిపిస్తుందని మరి ఎలా మా భూమిపై రుణాలు ఇస్తారంటూ ప్రశ్నించారు. దీనికి బ్యాంకర్ల నుంచి సమాధానం రాలేదు. అయితే ఏవో అరుణకుమారి మాత్రం నమ్మకంతో అడుగులు వేయాలని, కౌలు రైతులకు చేయూత అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సీతారామాంజనేయులు, స్టేట్ బ్యాంక్ మేనేజర్ అజయ్, సీజీజీబీ మేనేజర్ కే మోహన్ తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న సీజీజీబీ మేనేజర్ మోహన్

కౌలురైతులందరికీ బ్యాంకు రుణాలు

● లీడ్‌బ్యాంకు మేనేజర్ మహిపాల్‌రెడ్డి

దుగ్గిరాల, జనవరి 29(ఆంధ్రజ్యోతి): కౌలు రైతులందరికీ బ్యాంకు రుణాలను అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్‌రెడ్డి అన్నారు. చిలువూరులో రైతుసేవాకేంద్రంలో యూనియన్ బ్యాంకు వ్యవసాయశాఖ సంయుక్తంగా కౌలు రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి, ఏడీఏ ఉషారాణి అధ్యక్షతన జరిగిన సదస్సులో మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సక్రమంగా రుణాల చెల్లింపులు జరిపే కౌలురైతులకు రూ.లక్ష వరకూ వడ్డీలేని రుణాలు, 25పై వడ్డీతో రూ.3లక్షల వరకూ రుణాలిస్తుందన్నారు. భూయజమాని రుణం తీసుకోనట్లైతేనే సాగుచేసే కౌలురైతులకు రుణావకాశం కల్గుతుందన్నారు. ఇప్పటివరకు రుణాలు తీసుకోని కౌలురైతులకు భూసర్వే నెంబర్ల ఆధారంగా రుణావకాశం కలుగుతుందన్నారు. చిలువూరు, కేఆర్‌కొండూరు, పెనుమూలి, మోరంపూడి గ్రామాల్లో 10నుంచి 15 శాతం వరకూ చెలిస్తే ఒకేవిడతలో బకాయిలు చెల్లించిన వారికి కొత్తరుణాలకు అర్హత లభిస్తుందన్నారు. కౌలురైతుసంఘ రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ కౌలు రైతులందరికీ రుణాలిచ్చి వారి పంటలకు అవసరమైన పెట్టుబడికి బ్యాంకులు సహకరించాలన్నారు. ఏవో పి.శిరీష, జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు, మండల కార్యదర్శి భీమిరెడ్డి అమ్మిరెడ్డి, వీఆర్‌పి రమేష్, వీఏఏ, బ్యాంకుల ఫీల్డ్ ఆఫీసర్లు రైతులు పాల్గొన్నారు.

3న వడ్లపూడి సాయిబాబా మందిర వార్షికోత్సవం

● గోడప్రతులను విడుదల చేసిన టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారామ్



వార్షికోత్సవ పోస్టర్లను విడుదల చేస్తున్న టీటీడీ పాలకమండలి సభ్యుడు శాంతారామ్ తదితరులు

మంగళగిరి, జనవరి 29(ఆంధ్రజ్యోతి): వచ్చేనెల మూడో తేదీన పెదవడ్లపూడిలో ఉన్న భగవాన్ శ్రీసత్య షిర్డి సాయిబాబా మందిర 19వ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఆ ఆలయ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం తెలిపారు. ఈ మేరకు బాబా మందిరం వద్ద బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం శాంతారామ్‌తో కలిసి వార్షికోత్సవం తాలూకు గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాతూరి మాట్లాడుతూ.. ప్రతియేటా మందిర వార్షికోత్సవాన్ని గ్రామ పండుగగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. ఈ ఏడాది కూడ వార్షికోత్సవానికి లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచే కాకుండా అమెరికా, ఢిల్లీ నుంచి కూడ ఈ పర్యాయం పెక్కుమంది భక్తులు ఈ వేడుకకు తరలిరానున్నారని చెప్పారు. వార్షికోత్సవం సందర్భంగా మూడో తేది ఉదయం కాకడ హారతి, పాలాభిషేకం, అన్నాభిషేకం, ప్రత్యేక పూజలను నిర్వహిస్తామన్నారు. ఉదయం పది గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సినీ సంగీత గాయనీ గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీషో కళాకారులతో హాస్యవల్లరి, డూప్‌స్టార్స్, మ్యాజిక్ షో వంటి మరెన్నో అలరించే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు పాతూరి తెలిపారు. గో సేవే గోవిందుని సేవ అన్న పెద్దల వాక్కును దృష్టిలో ఉంచుకుని బాబా మందిరానికి అనుబంధంగా గోశాలను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం శాంతారామ్ మాట్లాడుతూ ఇక్కడి బాబా మందిరం దక్షిణ షిర్డీగా పేరు గాంచడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో రామినేని ఫౌండేషన్ అధ్యక్షుడు రామినేని ధర్మ ప్రచారక్, యేళ్ల రాఘవయ్య, పాతూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

2న చిర్రావూరులో మెగా వైద్యశిబిరం

తాడేపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): 22 సంవత్సరాలుగా నిరంతర ప్రజాసేవలో ఉంటూ అనేక మందికి ఉచితంగా వైద్యసాయం అందించినట్టు మానవసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామస్థుల సహకారంతో మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఉత్తమ సేవలందించిన బీఎల్‌వోలకు ప్రశంసాపత్రాలు



బీఎల్‌వోలకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.గంగరాజు

తాడికొండ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవలు అందించిన బీఎల్‌వోలకు ప్రశంసాపత్రాలు అందజేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం గంగరాజు తెలిపారు. బుధవారం గుంటూరులోని ఎన్నికల కార్యాలయంలో బీఎల్‌వోలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ మండలంలో అంగన్‌వాడీ టీచర్లుగా విధులు నిర్వహిస్తు బూత్ లెవల్ ఆఫీసర్లుగా పనిచేసి ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలు అందించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లుగా పనిచేస్తున్న కే సామ్రాజ్యం, ఎస్‌కే శంషా ద్‌బేగం, ఎం గజలక్ష్మి, ఎస్‌కే మస్తానీ, ఎస్‌కే నూర్జహాన్, సీహెచ్ సుజాత, టీ దేవకరుణలు ఎలక్షన్ డ్యూటీ బాధ్యతాయుతంగా నిర్వహించినందుకు సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ ఏ మోహినికుమారి, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌డీ నల్లా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వమే చొరవ తీసుకోవాలి


● రౌండ్ టేబుల్ సమావేశంలో ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు

తాడేపల్లి టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వమే ఏసీసీ కార్మికుల సమస్యను చొరవ తీసుకుని పరిష్కరించాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణపరిధిలోని బ్రహ్మానందపురం ఏసీసీ కార్మికుల ట్రేడ్ యూనియన్ కార్యాలయం వద్ద ఏసీసీ కార్మిక పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు కంచర్ల కాశయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు డీ శామ్యూల్, ఏఐఎఫ్‌టీయూ నాయకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా లోకేశ్ ఏసీసీ కార్మికుల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి కార్మికులకు నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సీపీఎం 'జాతా'ను జయప్రదం చేయాలి

● సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు రవి, వెంకటేశ్వరరావు

తాడేపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరుగు సీపీఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా రాజధాని నిర్మాణం.. రాష్ట్ర అభివృద్ధి నినాదంతో జరుగు సీపీఎం జాతను జయప్రదం చేయాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, బూరుగ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణపరిధిలోని మేకా అమరారెడ్డి భవన్‌లో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు జరగనున్న నేపథ్యంలో గురువారం ఉదయం 9.30గంటలకు తాడేపల్లి పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి సీపీఎం జాత ప్రారంభమై, మంగళగిరి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని గుంటూరు చేరుతుందని తెలిపారు. అనంతరం శుక్రవారం నారా కోడూరు, తెనాలి, పొన్నూరు, బాపట్ల నుంచి చీరాల, ఒంగోలు మీదుగా నెల్లూరు మహాసభకు చేరుతుందని తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీన నెల్లూరులో వేలాదిమందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అమరావతిని రాజధానిగా నిలుపుకునేందుకు రైతులు, ప్రజలు ఉద్యమించారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రాజధాని నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్‌రావు, సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సీపీఎం పట్టణ నాయకులు దర్శనపు విజయ్‌బాబు, నీరుడు దుర్గారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎం రవి

ముట్లూరులో వంట గ్యాస్ బ్లాక్ మార్కెట్ దందా

● గుట్టు రట్టు చేసిన సివిల్ సప్లయిస్ అధికారులు
● ఇద్దరు మహిళలపై 6(ఏ) కేసు.. పది సిలిండర్లు స్వాధీనం

వట్టిచెరుకూరు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముట్లూరు గ్రామంలో ఇద్దరు మహిళలు సఖి సెంటర్ పేరుతో చేస్తున్న వంట గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ దందా గుట్టును బుధవారం సివిల్ సప్లయిస్ అధికారులు రట్టు చేశారు. కొంతకాలంగా ముట్లూరు గ్రామంలో హెచ్‌పీ గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నట్టు డీఎస్‌వోకు అందిన ఫిర్యాదు నేపథ్యంలో సివిల్ సప్లయిస్ అధికారులు బుధవారం సీఎస్‌డీటీ శంకర్, వారి బృందం ఆధ్వర్యంలో రెండు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీకి వెళ్లగా ఇద్దరు మహిళలని గుర్తించారు. ఒకరి వద్ద ఐదు హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు, మరో మహిళ వద్ద రెండు ఫుల్, మూడు ఖాళీ సిలిండర్లను స్వాధీనం చేసుకొని 6(ఏ) కేసు నమోదు చేసినట్టు సమాచారం. సీఎస్‌డీటీ నేతృత్వంలోని బృందం విచారణలో గ్రామంలోని అధిక శాతం వినియోగ దారుల గ్యాస్ పుస్తకాలను వారి వద్దనే ఉంచుకొని వారే బుక్ చేస్తూ నిండు సిలిండర్ రూ.827.50లకు డెలివరి ఇవ్వాల్సి ఉండగా పుస్తకం కలిగి ఉన్న వినియోగదారుడికి రూ.900, అత్యవసరమైన వారికి అధికంగా వసూలు చేస్తున్నట్టు వారి విచారణలో గుర్తించినట్టు సీఎస్‌డీటీ వెల్లడించారు.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి


డీఎస్పీ భానోదయ



హెల్మెట్‌పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ భానోదయ

ప్రత్తిపాడు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గుంటూరు సౌత్ జోన్ డీఎస్పీ భానోదయ అన్నారు. ప్రత్తిపాడులో హెల్మెట్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డీఎస్పీ భానోదయ, సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగేంద్రలు హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రత్తిపాడు రామ వాగు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ భానోదయ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహనాలను నడపడం వల్ల మన ప్రాణాలతో పాటు మన కుటుంబాన్ని మనం రక్షించిన వారమవుతామన్నారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఆమె సూచించారు.

ఘనంగా మేరీమాత ఉత్సవం, తేరు ప్రదక్షిణ



పెదపాలెంలో మేరీమాత, ఉత్సవంలో పాల్గొన్న క్రైస్తవులు

దుగ్గిరాల (పెదపాలెం), జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపాలెంలో మేరీమాత ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం స్థానిక దళితవాడలోని ప్రార్థనాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మేరీమాత గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఫాదర్ జోసెఫ్ ప్రభుకుమార్, జోసెఫ్‌రెడ్డి, నూతక్కి విచారణ గురువు మంద అంథోని రాజ్‌లతో పూజబలి సమర్పించారు. గ్రామ ప్రజలు, బంధు మిత్రులు, సంఘ పెద్దలతో కలిసి యువకులు పెద్ద సంఖ్యలో గ్రామోత్సవంలో పాల్గొన్నారు. గ్రామవీధుల్లో తేరుప్రదక్షిణ నిర్వహించారు.

మణిపాల్‌లో అకలేసియా కార్డియా వ్యాధికి చికిత్స

తాడేపల్లి టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పరిధిలోని మణిపాల్ ఆస్పత్రిలో ఓ 86 ఏళ్ల వ్యక్తికి అరుదైన అకలేసియా కార్డియా వ్యాధికి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. సదరు రోగి చాలా కాలంగా మింగిన ఆహారం నోటిలోకి తిరిగి రావడం, రాత్రిపూట దగ్గు లాంటి లక్షణాలతో బాధపడుతున్నాడని మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీలో కన్సల్టెంట్లు డాక్టర్ బత్తిని రాజేష్, డాక్టర్ రాజేష్ చంద్రలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య పరీక్షల్లో ఆహారం అన్నవాహికలో ఇరుక్కుని ఉన్నట్టు తేలిందని, కానీ క్యాన్సర్ సంకేతాలు లేవని గుర్తించి శస్త్రచికిత్స చేశామన్నారు. హైరిజల్యూషన్ ఎసోఫాజియల్ మనోమెట్రీ ద్వారా పరీక్షల్లో అతనికి అకలేసియా కార్డియా ఉందని నిర్ధారించినట్టు తెలియజేశారు. అధునాతన ఎండోస్కోపి విధానం ద్వారా చికిత్స చేయించడంతో రోగి త్వరగా కోలుకున్నాడన్నారు. ఈ సందర్భంగా మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ కన్సల్టెంట్ డాక్టర్ బత్తిని రాజేష్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ కన్సల్టెంట్ డాక్టర్ రాజేష్ చంద్రలను మణిపాల్ హాస్పిటల్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి అభినందించారు.

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

● టీడీపీ సీనియర్ నాయకుడు గుంటుపల్లి పానయ్య



బండారుపల్లిలో పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు గుంటుపల్లి పానయ్య

తాడికొండ (బండారుపల్లి) జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగించుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు గుంటుపల్లి పానయ్య తెలిపారు. బుధవారం బండారుపల్లి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పానయ్య మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాల ద్వారా గ్రామంలోని 210 గొర్రెలు, మేకలకు, 54 పశువులకు, 30 దూడలకు నట్టల నివారణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పొన్నెకల్లు పశువైద్యాధికారి డాక్టర్ సౌజన్య, సిబ్బంది వెంకట్రావు, నవీన్, వినోద్, పాడి రైతులు పాల్గొన్నారు.

అదనపు ఆదాయం కోసం పశువుల పెంపకం

ఫిరంగిపురం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : పశువుల పెంపకం రైతులకు అదనపు ఆదాయం కోసమేనని, కనుకనే రాష్ట్ర ప్రభుత్వం పశు అభివృద్ధికి కృషి చేస్తోందని మండల పశు వైద్యాధికారి షేక్ పీర్ అహమ్మద్ అన్నారు. బుధవారం మండలంలోని అమీనాబాద్, వేములూరిపాడు గ్రామాల్లో జరిగిన పశు ఆరోగ్య వైద్యశిబిరాల్లో ఆయన మాట్లాడారు. సాధారణ కేసులు 30, వంద పశువులకు డీ వార్మింగ్, 30 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపామన్నారు. కార్యక్రమంలో బత్తుల రమేష్(బుజ్జి), జెట్టి సుమన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఆర్ విసీల, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి : ఎంఈవో

కాకుమాను(గరికపాడు), జనవరి 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలని నైతిక విలువలు విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పించాలని ఎంఈవో కేఎఫ్ కెన్నడీ అన్నారు. మండలపరిధిలోని గరికపాడు ఎంపీపీ మెయిన్, రంగానగర్ ఎంపీపీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల హాజరు, సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్న ఎఫ్ఏ -3 పరీక్షల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో కెన్నడీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ప్రతి విద్యార్థి నూరుశాతం హాజరుకావాలని తెలిపారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

వైభవంగా శ్రీవారి కల్యాణం

తెనాలి, మారీసుపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణమహోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. బుధవారం స్థానిక బోసురోడ్డులోని నూకల రామకోటేశ్వరావు కల్యాణమండపంలో శ్రీ విద్యాపీఠం, శ్రీసాలిగ్రామ మఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీప్రజ్ఞానంద సరస్వతి పర్యవేక్షణలో శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామివార్ల కల్యాణాన్ని కనుల పండుగగా వేదపండితులు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నంబూరి వెంకటకృష్ణ మూర్తి, కొత్త సుబ్రహ్మణ్యం, రావూరు సుబ్బారావు, ఎం.రమణయ్య, గోపు రామకృష్ణ, పి.వెంకటేశ్వరావు, ఎం.శివ, కె.నాగేశ్వరావు, రాజేశ్వరావు, జైలక్ష్మీ మాతృమండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్ల వార్డు పర్యటనల రద్దు

తెనాలి, మారీసుపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వచ్చిన కారణంగా బుధవారం సాయంత్రం 3, 4వ వార్డులలో జరగాల్సిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాదయాత్ర రద్దయిందని మంత్రి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత పాదయాత్రను మంత్రి నాదెండ్ల మనోహర్ తిరిగి కొనసాగిస్తారని పేర్కొన్నారు.

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

పొన్నూరు టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మార్చి 8న స్థానిక సివిల్ కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా కేంద్రం చైర్మన్ మెజిస్ట్రేట్ ఏ పవన్ కుమార్ బుధవారం తెలిపారు. రాజీ పడదగిన కేసులను ఈ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని మేజిస్ట్రేట్ సూచించారు.

మధ్యాహ్న భోజనంపై హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఎంఈవో సాల్మన్‌రాజు

కొల్లిపర, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకంపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర ఉర్దూ పాఠశాలలో వంటవండే విధానాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన పథకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు అజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

పశువుల పెంపకంపై అవగాహన కలిగి ఉండాలి

● పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగిరెడ్డి

తెనాలి రూరల్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): పశువులపెంపకంపై పశుపోషకులు అవగాహన కలిగి ఉండాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగిరెడ్డి చెప్పారు. మండలంలో పశువైద్యశిబిరాల నిర్వహణలో భాగంగా బుధవారం ఎరుకలపూడిలో 207 పశువులకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీచేశారు. అనంతరం పశువుల పెంపకంలో జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. వెటర్నరీ డాక్టర్ మీనాక్షి, సర్పంచ్ పసుపులేటి సామ్రాజ్యం, శాంతకుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

తెనాలి రూరల్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న యువతి మాలతి బుధవారం మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ ప్రతాప్‌కుమార్ తెలిపారు. సోమవారం గుంటూరు నుంచి తెనాలి ద్విచక్రవాహనంపై వస్తున్న పినపాడుకు చెందిన మాలతి, రమ్య అంగలకుదురు - సంగంజాగర్లమూడి ప్రధాన రోడ్డుపై తెనాలి నుంచి వస్తున్న యువకుడి ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొన్న విషయం విదితమే. తీవ్రంగా గాయపడిన మాలతి గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శబరిమల వెళ్లి వ్యక్తి అదృశ్యం

తెనాలి రూరల్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): శబరిమల వెళ్లి వ్యక్తి అదృశ్యమైన ఘటనపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందింది. మండలంలోని సంగంజాగర్లమూడికి చెందిన లింగంశెట్టి శ్రీనివాసరావు (54) ఈ నెల 17న గ్రామస్తులు ఎనిమిది మందితో కలిసి శబరిమల యాత్రకు వెళ్లారు. 19న పంబానది వద్ద నుంచి కనిపించలేదు. అతడి ఆచూకీ కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో అక్కడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కుమారుడు నాంచారయ్య బుధవారం రూరల్ పోలీసులను ఆశ్రయించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



గుర్తు తెలియని మృతదేహం

తెనాలి క్రైం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): గూడ్స్ రైలుకు ఎదురు వెళ్లి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మంచికలపూడి రైల్వే క్రాసింగ్ వద్ద జరిగింది. రైల్వే జీఆర్‌పీ ఎస్ఐ జి.వెంకటాద్రి కథనం మేరకు.. తెనాలి-విజయవాడ ప్రధాన రైలు మార్గంలో దుగ్గిరాల రైల్వేస్టేషన్ సమీపంలోని మంచికలపూడి రైల్వేక్రాసింగ్ వద్ద బుధవారం ఉదయం 30-35 సంవత్సరాల యువకుడు గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రెయిన్‌ల మరమ్మతులకు అంచనాలు సిద్ధం

● గత ఐదేళ్ల నిర్లక్ష్యంతో పేరుకుపోయిన మేటలు
● నీరు పారక ముంపునకు గురవుతున్న భూములు
● సాగునీటి సంఘాలపైనే రైతన్నల ఆశలు



గుంటూరు నల్లాలో పేరుకుపోయిన తూటికాడ

తెనాలి క్రైం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): జగన్ ఐదేళ్ల పాలనలో రైతన్నలకు కష్టాలే మిగిలాయి. కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతుల విషయంలో పూర్తి నిర్లక్ష్యం వహించడంతో కొద్దిపాటి వర్షానికే పొలాల్లో చేరిన నీరు బయటకు వెళ్లే మార్గంలేక పంట మొలకెత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతు ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం వాటి పరిష్కారానికి ఇప్పటికే సాగునీటి సంఘాలను ఏర్పాటుచేసింది. వాటి ద్వారా త్వరితగతిన డ్రెయిన్లు, సాగునీటి కాల్వల మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తెనాలి డివిజన్ పరిధిలోని రేపల్లె మెయిన్ డ్రెయిన్, తుంగభద్ర డ్రెయిన్, గుంటూరు నల్లా, పెదవడ్లపూడి, సంగం జాగర్లమూడి మేజర్ డ్రెయిన్‌లతో పాటు వేమూరు, తెనాలి, మంగళగిరి నియోజకవర్గాల పరిధిలోని 6 మీడియం



చుండూరు వద్ద తుంగభద్ర డ్రెయిన్ మధ్యలో ఏర్పడిన మేటలు


డ్రెయిన్‌లకు మరో 130 మైనర్ డ్రెయిన్‌లకు సంబంధించి 82 పనులు గుర్తించారు. వీటికి గాను రూ.2.35 కోట్లతో అంచనాలు రూపొందించినట్లు డ్రెయినేజీ శాఖ డీఈ అనీల్‌కుమార్ తెలిపారు. నీటి సంఘాల ద్వారా ధ్వంసమైన కాల్వ కట్టలు పటిష్ట పరచడం, జంగిల్ క్లియరెన్స్, గుర్రపుడెక్క తొలగింపు, డ్రెయిన్‌లో ఏర్పడిన మట్టి మేటలు తొలగింపు జరుగుతుందన్నారు. తుంగభద్ర డ్రెయిన్‌లో ఎగువ ప్రాంతాలైన గుంటూరు నల్లా, ఆత్మకూరు, పెదవడ్లపూడి, నంబూరు వీరనాయకునిపాలెం, శలపాడు, జాగర్లమూడి నుంచి వచ్చే వ్యర్థాలు తుంగభద్ర డ్రెయిన్‌లో కలిసి దిగువన దుండిపాలెం, చుండూరు, మోదుకూరు ప్రాంతాలలో మేటలు వేసి నీటి పారుదల ఆగి అధిక వర్షాల కాలంలో డ్రెయిన్ పొంగి పక్కన ఉన్న పంట భూములను ముంచి వేస్తున్నాయి. గత ఏడాది మోదుకూరు, చుండూరు, ఆరమండ రైతులు తుంగభద్ర డ్రెయిన్ పొంగడం వలన చేతికందిన పంట నష్టపోవాల్సి వచ్చింది. గుంటూరు నల్లా నుంచి వచ్చే వ్యర్థాలను దిగువకు చేరకుండా మధ్యలోనే తొలగించే ఏర్పాటు చేయాలని దిగువ ప్రాంత రైతులు కోరుతున్నారు.

వేమూరు, తెనాలి, మంగళగిరి నియోజకవర్గాల్లో 130 మైనర్ డ్రెయిన్‌లలో ఎక్కువగా కట్టలు కోతకు గురికావడం, తూటికాడతో నిండి ఉన్నాయి. జగన్ ప్రభుత్వంలో కనీసం వాటిలో పేరుకుపోయిన తూటికాడను తొలగించడానికి కూడా చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. నీటి సంఘాల ద్వారా వేసవి కాలంలోనే నిర్లక్ష్యానికి గురైన డ్రెయిన్‌ల మరమ్మతులు పూర్తి చేస్తే రానున్న రోజుల్లో రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సదరం సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పారదర్శకంగా చేయాలి

● ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి

తెనాలి రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం సర్టిఫికేట్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా జరిపి అర్హులైన వారికి మాత్రమే పింఛన్లు అందేలా చూడాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి చెప్పారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తున్న సదరం రీ వెరిఫికేషన్ ప్రక్రియను బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ పరిశీలించారు. వైద్య బృందానికి సర్టిఫికేట్లు రీ వెరిఫికేషన్ పారద్శకంగా జరపాలని సూచించారు. మొత్తం శిబిరానికి 120మంది వచ్చి రీ వెరిఫికేషన్ చేయించుకున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు.



కంటి వైద్య శిబిరానికి చేతి కర్రతో మెట్లు ఎక్కి వస్తున్న వృద్ధుడు, తాగేందుకు గ్లాసులు లేకపోవడంతో చేతితో నీరు తాగుతున్న రోగి సహాయకులు

సదరానికి వచ్చేవారికి తప్పని ఇక్కట్లు

దివ్యాంగులు, వివిధ అనారోగ్య సమస్యలతో సదరం సర్టిఫికెట్ పొంది పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు రీ వెరిఫికేషన్ ప్రక్రియకు తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు వస్తున్నారు. ఐతే వీరిలో ఎక్కువగా కంటి చూపు లేని వారు, దివ్యాంగులు, ఇతర సమస్యలతో వచ్చేవారే అధికంగా ఉన్నారు. అటువంటి వారికి ఆసుపత్రిలో తగిన సౌకర్యాలు కల్పించంలో ఆసుపత్రి వర్గాలు విఫలమైనట్లు దివ్యాంగుల సహాయకుల నుంచి ఆరోపణలు వస్తున్నారు. తాగునీరు ఏర్పాటు చేయడం మినహా గ్లాసులు వంటివి లేకపోవడంతో నీరు తాగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇక కంటి వైద్య శిబిరం ఆసుపత్రి మొదటి అంతస్తులో ఏర్పాటు చేయడంతో దాదాపుగా 20 మెట్లు పైకి ఎక్కి రావాలంటే తప్పని సరిగా సహాయకుల సాయంతో కంటి చూపు కనిపించక తీవ్ర ఇబ్బందుల నడుమ వైద్యుల వద్దకు వెళ్లాల్సిన



క్యాంపుల్లో సిబ్బందికి సూచనలు ఇస్తున్న సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి

పరిస్థితి నెలకొంది. అంతే కాకుండా వారిని పైకి తీసుకువచ్చేందుకు వీల్‌చైర్లు వంటివి తగినన్ని ఏర్పాటు చేయకపోవడం ఉన్న వాటిల్లో రోగి సహాయకులే తీసుకుని వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంటి వైద్యశిబిరానికి వెళ్లే వారు ఏ మాత్రం పట్టుతప్పినా మెట్లపై నుంచి కిందపడి ప్రమాదాల బారిన అవకాశం ఉంది. అధికారులు క్యాంపునకు వచ్చే వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించండి

● పురపాలక సంఘ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పారిశుధ్య కార్మికులకు సూచించారు. బుధవారం పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో జరుగుతున్న శానిటేషన్ పనులను క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంలో రోడ్లపై ఉన్న చెత్తను గమనించి శానిటేషన్ సిబ్బందిని తొలగించి డంపింగ్ యార్డులకు తరలించాలని అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యర్థాలను రోడ్లపై, మురుగు కాలువలో వేయవద్దని, ఇంటి వద్దనే పారిశుధ్య కార్మికులకు అందించాలని మూడు బుట్టల విధానాన్ని అనుసరించాలన్నారు. పట్టణాభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు ఆదేశాలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు

ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోండి

పురపాలక సంఘ పరిధిలో వ్యాపార సంస్థలు తమ సంస్థల ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వ్యాపార సంస్థలను పురపాలక సంఘ కమిషనర్ బండి శేషన్న ఆకస్మిక తనిఖీ చేశారు. కొన్ని వ్యాపార సంస్థలు లైసెన్స్‌లను రెన్యూవల్ చేయకపోవడం గుర్తించి రెన్యూవల్ చేయించకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వ్యాపార సంస్థలు నిర్వహించే వారు ట్రేడ్ లైసెన్స్‌ను తీసుకోవాలని అన్నారు. నిబంధలకు విరుద్ధంగా ఎవరైనా లైసెన్స్‌లు లేకుండా షాపులను నిర్వహిస్తే పురపాలక సంఘ చట్టం ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమరయోధుల జీవితగాథ వీరస్థలి

తెనాలి అర్బన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సమరయోధుల జీవిత కథలను వీరస్థలి డాక్యుమెంటరీగా రూపొందిస్తున్నామని దర్శకుడు రత్నాకర్ తెలిపారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, రూరల్ మండలం కంచర్లపాలెం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చుక్కపల్లి రామయ్య చరిత్ర ఆధారంగా రూపొందించిన వీరస్థలి డాక్యుమెంటరీకి ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్ట్ తరుపున అవార్డు లభించిందని తెలిపారు. బొల్లిముంత కృష్ణ, గరికపాటి సుబ్బారావు, మోహనరావు, జీవన్, తులసి, శ్యామ్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలి, మారీసుపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద బుధవారం శ్రీవీరశైవ బసవేశ్వర సేవా సమితి సభ్యులు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యురాలు నేలవల్లి విజయ మాట్లాడుతూ ప్రతి నెల దాతల సహకారంతో పేదలకు అన్నదానం చేస్తున్నామని రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నేలవల్లి బసవయ్య, కుంకులగుంట మల్లికార్జునరావు, చుక్కా భాను, సతీష్, రాచంశెట్టి వంశీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఆహారం పంపిణీ చేస్తున్న సేవా సమితి సభ్యులు విజయ, బసవయ్య, భాను తదితరులు

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఏఎస్‌ఎన్ విద్యార్థుల ఎంపిక

తెనాలి అర్బన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): క్యాంపస్ సెలక్షన్స్‌లో ఏఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో గత డిసెంబరు నుంచి నిర్వహించిన ఎంపికలలో 279మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. బుధవారం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘ సభ్యుడిగా కొండయ్య

తెనాలి అర్బన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): తెనాలికి చెందిన న్యాయవాది తిన్నలూరి కొండయ్య భారత న్యాయవాదుల సంఘం సభ్యుడిగా ఎన్నికయ్యారు. విజయవాడ మినర్వా హోటల్‌లో ఈ నెల 25న జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఆయనను ఈ పదవికి ఎంపిక చేయడంపై పలువురు న్యాయవాదులు అభినందించారు.

మహాత్మాగాంధీ ఆరాధనోత్సవం

మహాత్మా సేవా శాంతి ఆశ్రమంలో నిర్వహిస్తున్న వజ్రోత్సవాలలో భాగంగా బుధవారం 77వ మహా ఆరాధన ఉత్సవం నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన కృషిని పలువురు వక్తలు వివరించారు. రజిని, రామలింగాచారి, కోటేశ్వరరావు, సుజాత, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

● మండల పశువైద్యాధికారి సాయిసతీష్‌రాజు

కొల్లిపర, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రైతులు పశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల పశువైద్యాధికారి సాయిసతీష్‌రాజు అన్నారు. బుధవారం కొల్లిపర శివారు కొత్తబొమ్మువానిపాలెంలో ఉచిత పశు శిబిరాన్ని రైతులతో కలిసి పశువైద్యాధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిసతీష్‌రాజు మాట్లాడుతూ పశువులకు సోకే అన్నిరకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పశువైద్యాధికారులు పశువులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు జయశ్రీ, సుజాత, నవ్య రైతులు పాల్గొన్నారు.

రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోండి

\- ఏడీఏ ఉషారాణి

తెనాలి రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రైతులు, కౌలు రైతులు బ్యాంకుల ద్వారా సాగుకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ ఉషారాణి చెప్పారు. బుధవారం మండలంలోని కొలకలూరులో రైతులు, కౌలు రైతులకు లీడ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ద్వారా రుణ సౌకర్యం కల్పించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ రంజిత్ కుమార్ రైతులతో మాట్లాడుతూ సాగుచేసే రైతు, కౌలు కార్డు ఉన్న కౌలు రైతులు బ్యాంకును సంప్రదించి రుణాలు పొందేలా అవకాశం కల్పిస్తున్నామన్నారు. కౌలు కార్డులు లేని రైతులు గ్రూప్‌గా ఏర్పడి బ్యాంకును సంప్రదిస్తే వారికి కూడా లోన్ అందేలా చూస్తామన్నారు.

కొలకలూరులో పొలం పిలుస్తోంది..



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో ప్రేమసాగర్, రైతులు

తెనాలి రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలకలూరులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి జి.ప్రేమసాగర్ గ్రామంలోని మొక్కజొన్న పైర్లను రైతులతో కలిసి పరిశీలించి సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పలువురు వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

● డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటలక్ష్మి

పొన్నూరు టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న పైరులు కాండం తొలిచే కత్తెర పురుగు నివారణ చర్యలు పాటించాలని డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ, మామిళ్ళపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు హాజరై అపరాల పంటలు మొక్కజొన్న పైరులు పరిశీలించి సస్యరక్షణ చర్యలు సూచించారు. మినుమును, పెసర పంటల్లో పల్లాకు తెగులు, అల్లాకు తెగులు ఉధృతి అధికంగా ఉందని తెగులు నివారణ చర్యలు సూచించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు కాండంతో పురుగు ఉధృతి నివారణకు మందులు పిచికారి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడుతూ భూమి ఆరోగ్యం కాపాడుకోవాలంటే అధిక మోతాదు ఎరువులు వినియోగించవద్దని సూచించారు. జీవన ఎరువులు వినియోగం ద్వారా భూమిసారాన్ని పరిరక్షించవచ్చు అన్నారు. ఏడీఏ రామకోటేశ్వరి మాట్లాడుతూ కౌలురైతులకు రుణ సదుపాయం ఉన్నందున రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శైలజ, రాణి మామిళ్ళపల్లి, స్టేట్ బ్యాంక్ మేనేజర్ జి అనిల్ కుమార్, డేగల వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఉరుసు మహోత్సవం

పొన్నూరు టౌన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలపూడిలోని గంజే షాహిద్ బాబా దర్గా ఉరుసు మహోత్సవం బుధవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఉరుసు సందర్భంగా దర్గాను ప్రత్యేంగా అలంకరించారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. వీవర్స్ కాలనీలోని దర్గా ధర్మకర్త దేవరపాటి మస్తాన్‌రెడ్డి గృహం నుంచి జెండా ఉత్సవం ప్రారంభమైంది. మస్తాన్‌రెడ్డి గంధంను జెండా మహోత్సవంలో ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గుర్రపు ర్యాలీ ఫకీర్ల తాషా మేళ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గంధంను ఊరేగింపుగా తీసుకువచ్చి బాబా దర్గాకు అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం దర్గా నిషాన్‌కు చద్దరును బహూకరించారు. గంధ మహోత్సవంను వీక్షించి బాబా ఆశీస్సులు స్వీకరించేందుకు కుల మతాలకు అతీతంగా పొన్నూరు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు దరఖాస్తు చేసుకోవాలి

పొన్నూరు టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 30వ తేదీలోగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కోసం అర్హులైన ఇంటి నిర్మాణదారులు దరఖాస్తులు అందజేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కార్యాలయం ప్రతినిధులు బుధవారం తెలిపారు. పొన్నూరు పట్టణ, మండల పరిధిలో ప్రజలు ఇంటి స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోదలచినవారు ఈ పథకం కింద అర్హులుగా తెలిపారు. ఇతర వివరాల కోసం గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంటు వార్డు సచివాలయంలోని ప్లానింగ్ సెక్రటరీని సంప్రదించాలని సూచించారు. పట్టణ హౌసింగ్ ఏఈ 9493340334, రూరల్ హౌసింగ్ ఏఈ 7093930819, టీడీపీ కార్యాలయం 949027518 నంబర్లలో సంప్రదించాల్సిందిగా సూచించారు.

దేవదాయ భూములు సాగుచేస్తున్నవారికి రుణాలివ్వాలి

● రైతు సంఘంజిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి

తెనాలి రూరల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): దేవదాయ భూములను సాగుచేస్తున్న రైతులకు కౌలు రైతు కార్డులతో సంబంధం లేకుండా రుణాలు అందేలా చూడాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని కొలకలూరులో బ్యాంకు రుణాలపై వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు ఏర్పాటుచేసిన రైతుల అవగాహన సదస్సులో శివసాంబిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలుకు సాగుచేస్తున్న రైతులకు వ్యవసాయశాఖ కౌలుదారుల గుర్తింపుకార్డు అందించాలంటే భూయజమాని పాస్‌పుస్తకం జిరాక్సులు అందించాల్సి ఉందన్నారు. వాటిని కౌలురైతులకు అందించేందుకు పలువురు భూయజమానులు నిరాకరిస్తున్నారని ఫలితంగా కౌలురైతులు నష్టపోతున్నారన్నారు. కౌలుకు సాగుచేసే ప్రతి రైతుకు కార్డుతో సంబంధం లేకుండా ప్రభుత్వం నష్టపరిహారం, సబ్సిడీలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే కౌలుకు సాగుచేసే రైతులు వ్యవసాయాన్ని చేసే పరిస్థితి లేకుండా పోతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బ్యాంకు ద్వారా అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లవ్ జిహాద్‌పై అప్రమత్తంగా ఉండాలి

తెనాలి అర్బన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): సమాజంలో లవ్ జిహాద్‌ల పట్ల యువతులు అప్రమత్తంగా ఉండాలని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి బి.శేషారత్నం పేర్కొన్నారు. తెనాలి ప్రఖండ్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. హిందూ యువతులను లవ్ జిహాద్ పేరుతో వంచించేందుకు జరుగుతున్న ప్రయత్నాల పట్ల అవగాహన కల్పించారు. జయలక్ష్మి, అర్చన, మల్లేశ్వరి, పుష్పలత, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.